


# మన దునియా

Our News Our World

RNI Number
TELTEL/2023/85680

మన అక్షరం - మన ప్రపంచం



రిపోర్టర్లు కావలెను

తెలుగులో రాయగల సమర్థత, సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు.

మన దునియా

ఇంకెందుకు ఆలస్యం...
9490056011,9603969335



సంపుటి : 3 | సంచిక : 272 | మే 30 శనివారం 2026 | పేజీలు : 8 | వెల రూ. 4.00/-










## ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో...

# ఇసుక లారీలు పరుగు!

# ధాన్యం లారీలు బంద్!




### రైతన్న బతికితేనే రాష్ట్రం బతుకుతుంది..! ముందుగా ధాన్యం కొనండి.!

- రైతన్న ఆవేదనకు ఎవరు బాధ్యులు.?
- అన్నదాత కన్నీరు..! ప్రభుత్వ నిర్లక్ష్యం.!
- తెలంగాణలో ధాన్యం కొనుగోలు గందరగోళం.!
- ఇసుకకు గ్రీన్ సిగ్నల్.! రైతన్న ధాన్యనికి రెడ్ సిగ్నల్.!
- ధాన్యం గుట్టలు పెరుగుతుంటే, ప్రభుత్వం మాత్రం మౌనం.!
- ధాన్యం కొనుగోలు చేయండి. రైతన్నను కాపాడండి.!

**మన దునియా,హైదరాబాద్:డెస్క్ మే 29**

తెలంగాణలో రైతు పండించిన ప్రతి గింజ వెనుక చెమట ఉంది. అప్పు ఉంది. ఆశ ఉంది. కానీ అదే రైతు ధాన్యం అమ్ముకునే సమయానికి ప్రభుత్వ అలసత్వం, మిల్లర్ల దోపిడీ, కొనుగోలు కేంద్రాల అవ్యవస్థ అతడిని మళ్లీ రోడ్డున పడేస్తోంది. “రైతే రాజు” అని సభల్లో చెప్పే నాయకులు, కొనుగోలు కేంద్రాల్లో రైతు పడుతున్న బాధను మాత్రం చూడటం లేదని స్పష్టంగా కనిపిస్తుంది. వానలు, ఎండలు తట్టుకుని పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకొస్తే రోజులు గడుస్తున్నా తూకం వేయడం లేదు. టోకెన్ల పేరుతో ఆలస్యం చేస్తు, తేమ శాతం పేరుతో కోతలు విధిస్తు, మిల్లర్ల చేతుల్లో దోపిడీకి గురవుతున్నా అన్నదాతలు. ఇదే ప్రస్తుతం తెలంగాణలో రైతులు పరిస్థితి అని చెప్పవచ్చును. ధాన్యం తడిసిపోతే రైతుదే నష్టం, బస్తాలు చినిగినా రైతుదే నష్టం, ట్రాక్టర్లు, లారీల కోసం రోజులు ఎదురు చూసినా ఖర్చు మాత్రం రైతుదే.మిల్లర్లు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు ప్రతి జిల్లాలో వినిపిస్తున్నాయి. “నాణ్యత లేదంటూ” క్వింటాల్‌కు కిలోల కొద్దీ కోతలు విధించడం, అధికారుల మౌన సహకారంతో రైతులను వేధించడం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో పారదర్శకత లేకపోవడం వల్ల మధ్యవర్తుల దందా మరింత పెరుగుతోందని, అన్నదాతకు అండగా ఉండాల్సిన ప్రభుత్వం మాత్రం ప్రకటనలకే పరిమితమైందనే విమర్శలు వినిపిస్తున్నాయి. రైతు పండించిన ధాన్యాన్ని సకాలంలో కొనుగోలు చేయకపోతే అతని కుటుంబం ఆర్థికంగా కుదేలవుతుందని, అప్పులు తీర్చలేక రైతు మానసిక వేదనకు గురవుతున్నాడని, ఇది కేవలం పరిపాలనా వైఫల్యం కాదు, రైతు జీవన హక్కుపై నిర్లక్ష్యం అని చెప్పకనే చెప్పవచ్చును. ప్రభుత్వం వెంటనే స్పందించి ఎలాంటి ఆంక్షలు లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలి. తేమ, నాణ్యత పేరుతో అనవసర ఇబ్బందులు పెట్టకుండా రైతుకు



### వర్షం పడితే రైతన్న బాధ ఊహించలేం.!

## వెంటనే ధాన్యం కొనుగోలు చేమాలి..!

## సీఎం ‘డీప్ స్లీప్ మోడ్’లో ఉన్నారు: విజయ్‌పై ఉదయనిధి స్టాలిన్ వ్యంగ్యం

- కడలూరు యువతి హత్యతో తమిళనాడులో రాజకీయ వేడి
- సీఎం విజయ్ ప్రభుత్వంపై ప్రతిపక్ష నేత ఉదయనిధి విమర్శలు
- ముఖ్యమంత్రి మొద్దు నిద్రపోతున్నారని వ్యంగ్యం
- రాష్ట్రంలో హత్యలు, దోపిడీలు నిత్యకృత్యమయ్యాయని ఆరోపణ
- సీఎం విజయ్ డీప్ స్లీప్ మోడ్‌లోకి వెళ్లారంటూ ఎద్దేవా
- మహిళల భద్రత కోసం తెచ్చిన ‘సింగప్పెన్ ఫోర్స్’ ఏమైందని ప్రశ్న

కడలూరులో సుమారు


(మిగతా 2వ పేజీలో..)



## ముగిసిన బండి భగీరథ్ పోలీసు కస్టడీ.. జైలుకు తరలింపు

- మైనర్ బాలికను లైంగికంగా వేధించినట్టు భగీరథ్ పై ఆరోపణలు
- భగీరథ్ పై పోక్సో కేసు పెట్టిన పోలీసులు
- మూడు రోజుల పాటు భగీరథ్ ను ప్రశ్నించిన పోలీసులు

(మిగతా 2వ పేజీలో..)



## ఇరాన్‌తో ఒప్పందంపై తుది నిర్ణయం తీసుకోబోతున్నాం: ట్రంప్

- ఇరాన్ అణ్వాయుధాలను ఎప్పటికీ కలిగి ఉండరాదని స్పష్టం
- హర్మూజ్ జలసంధిని తక్షణమే తెరవాలని డిమాండ్
- ఒప్పందంలో ఎలాంటి నగదు లావాదేవీలు ఉండవని వెల్లడి
- ఈ పరిణామాలు భారత్ ఇంధన భద్రతకు అత్యంత కీలకం



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్‌తో ఒక కీలక ఒప్పందంపై తుది నిర్ణయం

(మిగతా 2వ పేజీలో..)

## జూన్ 1న డీకే ప్రమాణస్వీకారం..

### సిద్ధరామయ్య తనయుడికి డిప్యూటీ సీఎం!

**మన దునియా,న్యూఢిల్లీ:మే 29**

న్యూఢిల్లీ: కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య రాజీనామాతో డీకే శివకుమార్ ముఖ్యమంత్రి పగ్గాలు చేపట్టనుండటం ఖాయమైంది. నాయకత్వ మార్పు నేపథ్యంలో తన కుమారుడు, ఎమ్మెల్యే యతీంద్ర సిద్ధరామయ్యకు ఉపముఖ్యమంత్రి పదవి ఇవ్వాలని పార్టీ అధిష్ఠానాన్ని సిద్ధరామయ్య కోరినట్టు విశ్వసనీయ వర్గాల సమాచారం. కీలకమైన సీఎల్‌పీ నేత ఎన్నిక శనివారంనాడు జరుగనుంది.

(మిగతా 2వ పేజీలో..)



మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం

## ముగిసిన బండి భగీరథ్ పోలీసు కస్టడీ.. జైలుకు తరలింపు

(మొదటి పేజీ తరువాయి)

మైనర్ బాలికను లైంగికంగా వేధించినట్టు ఆరోపణలు ఎదుర్కొంటున్న కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమారు బండి భగీరథ్ పోలీసు కస్టడీ ముగిసింది. భగీరథ్ ను పోలీసులు మూడు రోజుల పాటు విచారించారు. విచారణ ముగియడంతో భగీరథ్ ను పోలీసులు కోర్టులో హాజరుపరిచారు. అనంతరం కోర్టు ఆదేశాల మేరకు చర్లపల్లి జైలుకు తరలించారు.ఈ కేసు ప్రత్యేక విచారణాధికారి, కూకట్ పల్లి డీసీపీ రితిరాజ్ పర్యవేక్షణలో పోలీసులు భగీరథ్ ను విచారించారు. సీన్ రీకన్స్ట్రక్షన్ చేసేందుకు మొయినాబాద్ ఫామ్ హౌస్ కు కూడా ఆయనను తీసుకెళ్లారు. డిసెంబర్ 31న బాధితురాలిని భగీరథ్ తన స్నేహితులతో కలిసి ఫామ్ హౌస్ కి తీసుకెళ్లి అఘాయిత్యం చేసినట్టు ఆమె తల్లి పోలీసులకు ఫిర్యాదు చేసిన సంగతి తెలిసిందే. ఆమె ఫిర్యాదు మేరకు పోలీసులు పోక్సో కేసు నమోదు చేశారు. అయితే పోలీసు విచారణలో పలు ప్రశ్నలకు భగీరథ్ సమాధానాలు చెప్పకుండా మౌనంగా ఉన్నట్టు సమాచారం.

## సీఎం 'డీప్ స్లీప్ మోడ్'లో ఉన్నారు: విజయ్‌పై ఉదయనిధి స్టాలిన్ వ్యంగ్యం

(మొదటి పేజీ తరువాయి)

25 ఏళ్ల యువతి దారుణ హత్యకు గురవడం తమిళనాడులో రాజకీయ దుమారం రేపింది. రాష్ట్రంలో శాంతిభద్రతల పరిస్థితిపై ప్రతిపక్ష నేత ఉదయనిధి స్టాలిన్.. ముఖ్యమంత్రి విజయ్ నేతృత్వంలోని ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.శుక్రవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ హత్య ఘటన తనను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందన్నారు. తమిళనాడులో వరుసగా జరుగుతున్న హత్యలు, దోపిడీలు, లైంగిక దాడులతో రాష్ట్రంలో శాంతిభద్రతలు ఉన్నాయా అనే అనుమానం ప్రజల్లో కలుగుతోందని ఆయన పేర్కొన్నారు.'సోఫా మోడల్ గవర్నమెంట్' అధికారంలోకి వచ్చినప్పటి నుంచి హత్యలు, దోపిడీలు జరగని రోజంటూ లేదని ఆయన ఆరోపించారు. ముఖ్యమంత్రి విజయ్‌ను ఉదయనిధి నేరుగా లక్ష్యంగా చేసుకున్నారు. "ఎన్నికల ప్రచారంలో నోట్స్ చూస్తూ శాంతిభద్రతల గురించి పెద్ద పెద్ద పంచ్ డైలాగులు చెప్పిన వ్యక్తి, ముఖ్యమంత్రి అయ్యాక మొద్దు నిద్ర పోతున్నారు. ఇప్పుడాయన 'డీప్ స్లీప్ మోడ్'లోకి వెళ్లినట్లున్నారు" అని ఎద్దేవా చేశారు.మహిళల భద్రత కోసం ప్రకటించిన 'సింగప్పెన్ ఫోర్స్' ప్రారంభోత్సవ కార్యక్రమం చివరి నిమిషంలో రద్దయిందన్న వార్తలను ఆయన ప్రస్తావించారు. ఆ కార్యక్రమాన్ని కేవలం వాయిదా వేశారా లేక ఆ పథకాన్నే పూర్తిగా పక్కన పెట్టారా అని ఆయన ప్రశ్నించారు. ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణను ప్రభుత్వం నెమ్మదిగా నేర్చుకునేంత వరకు తమిళనాడు వేచి చూడలేదని ఉదయనిధి స్టాలిన్ స్పష్టం చేశారు.

## ఉద్యోగులకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం

**ఉద్యోగుల బకాయిలను 100 రోజుల్లో విడుదల చేస్తామని హామీ**

**ఈ క్రమంలో తొలి విడతగా రూ.2 వేల కోట్ల బకాయిల విడుదల**

**ఉద్యోగ సంఘాలు, రిటైర్డ్ ఉద్యోగులు హర్షం**

తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగులకు కాంగ్రెస్ సర్కారు శుభవార్త చెప్పింది. పెండింగ్ బకాయిల తొలి విడత మొత్తాన్ని ఇవాళ విడుదల చేశారు. ఉద్యోగుల సుదీర్ఘకాల బకాయిలను కేవలం 100 రోజుల్లో రూ.6,000 కోట్లు విడుదల చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి మల్లుభట్టి విక్రమార్క ఉద్యోగ జేఏసీ నాయకులకు స్పష్టమైన హామీ ఇచ్చిన విషయం తెలిసిందే.ఈ హామీని నెరవేర్చే దిశగా, రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆదేశాల మేరకు ఆర్థికశాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా ఈరోజు తొలి విడతగా రూ. 2,000 కోట్ల నిధులను విడుదల చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నిధులతో రిటైర్డ్ ఉద్యోగులకు సంబంధించి కీలకమైన బకాయిలను ప్రభుత్వం పూర్తిగా చెల్లించింది. రిటైర్డ్ ఉద్యోగుల జనరల్ ప్రావిడెంట్ ఫండ్ బకాయిల మొత్తాన్ని క్లియర్ చేశారు. అదేవిధంగా రిటైర్డ్ ఉద్యోగులకు సంబంధించి మే 2025 వరకు పెండింగ్‌లో ఉన్న కమ్యూటేషన్ బకాయిలను కూడా పూర్తిగా చెల్లించారు.ముందస్తు ప్రణాళికలు, పక్కా కార్యాచరణతోనే ఇది సాధ్యమైందని తెలంగాణ ప్రభుత్వం తెలిపింది. ఇచ్చిన మాట ప్రకారం మిగిలిన రూ. 4,000 కోట్ల బకాయిలను కూడా నిర్ణీత గడువులోగా ఉద్యోగుల ఖాతాల్లో జమ చేయడానికి తమ ప్రభుత్వం శరవేగంగా కసరత్తు చేస్తోందని వెల్లడించింది. ఉద్యోగుల పట్ల ప్రభుత్వం శ్రద్ధ చూపుతున్నదనడానికి ఇది నిదర్శనమని, ప్రభుత్వం వేగంగా నిర్ణయాలు తీసుకుంటోందని ఉద్యోగ సంఘాల నాయకులు, రిటైర్డ్ ఉద్యోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.




## జూన్ 1న డీకే ప్రమాణస్వీకారం..

(మొదటి పేజీ తరువాయి)

సీఎల్పీ నేతగా డీకే ఎన్నికైన అనంతరం ప్రభుత్వం ఏర్పాటుకు మార్గం సుగమమైంది. జూన్ 1న డీకే సర్కార్ ప్రమాణస్వీకారం చేయనుంది. అంతవరకూ ఆపద్ధర్మ ముఖ్యమంత్రిగా సిద్ధరామయ్య కొనసాగుతారు. కాగా, మంత్రివర్గ కూర్పుపై ఢిల్లీలో సిద్ధరామయ్య, డీకే పార్టీ అధిష్ఠానంతో వరుస సమావేశాలు జరుపుతున్నారు. ఈ సమావేశంలో సిద్ధరామయ్య తన డిమాండ్లను అధిష్ఠానం ముందుంచినట్టు చెబుతున్నారు. యతీంద్ర సిద్ధరామయ్యకు ఉపముఖ్యమంత్రి పదవిని సిద్ధరామయ్య ఆశిస్తున్నారు. దీనితో పాటు కాంగ్రెస్ సీనియర్ నేతలు కేజే జార్జి, జి.పరమేశ్వరలకు క్యాబినెట్‌లో చోటు కల్పించాలని సిద్ధరామయ్య కోరినట్టు తెలుస్తోంది. ఆ ఇద్దరూ కర్ణాటక ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (కేపీసీసీ) అధ్యక్ష పదవిని ఆశించడం లేదని ఆయన వివరించినట్టు తెలిసింది.

రేపు సీఎల్పీ సమావేశం

కాగా, కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ సమావేశం శనివారంనాడు జరుగనున్నట్టు మీడియాతో మాట్లాడుతూ శివకుమార్ తెలిపారు. కేంద్ర నాయకులు వస్తున్నారని, పార్టీ ఎమ్మెల్యేలంతా బెంగళూరులోనే ఉండాల్సిందని కోరామని ఆయన చెప్పారు.

ఖర్గేను కలిసిన సిద్ధరామయ్య

మరోవైపు, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేను ఆయన నివాసంలో సిద్ధరామయ్య కలిసారు. కర్ణాటక మంత్రులు ప్రియాంక్ ఖర్గే, కేసీ జార్జ్, యతీంద్ర సిద్ధరామయ్య ఆయన వెంట ఖర్గేను కలిసిన వారిలో ఉన్నారు. దీనికి ముందు కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ చైర్‌పర్సన్ సోనియాగాంధీ, విపక్ష నేత రాహుల్ గాంధీని 10 జన్‌పథ్‌లో సిద్ధరామయ్య కలిసారు. మర్యాదపూర్వకంగానే కేంద్ర నేతలను సిద్ధరామయ్య కలిసినట్టు కర్ణాటక కాంగ్రెస్ ఇన్‌చార్జి రణ్‌దీప్ సూర్జేవాలా తెలిపారు. కాంగ్రెస్ అధిష్ఠానం సూచనల మేరకు సిద్ధరామయ్య తన పదవికి గురువారంనాడు రాజీనామా చేశారు. ఆయన రాజీనామాను ఆమోదించేందుకు, మంత్రిమండలిని రద్దు చేసేందుకు గవర్నర్ థావర్‌చంద్ గహ్లోత్ లాంఛనంగా అంగీకరించారు. అయితే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు జరిగేంత వరకూ ఆపద్ధర్మ ముఖ్యమంత్రిగా కొనసాగాల్సిందిగా సిద్ధరామయ్యకు గవర్నర్ సూచించారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో.....

## ఇసుక లారీలు పరుగులు.! ధాన్యం లారీలు బంద్.!

(మొదటి పేజీ తరువాయి)

న్యాయం చేయాలి. కొనుగోలు కేంద్రాల్లో సరిపడ సిబ్బంది, బస్తాలు, తూకం యంత్రాలు అందుబాటులో ఉంచి, మిల్లర్ల దోపిడీపై కఠిన చర్యలు తీసుకోవాలని, రైతు ధాన్యం కొనుగోలులో ఆలస్యం అంటే రైతు కడుపుపై తన్నినట్టేనని ప్రభుత్వం గుర్తెరగాలి. అన్నం పెట్టే రైతు కళ్లలో నీళ్లు ఉంటే, రాష్ట్ర అభివృద్ధి గురించి చెప్పుకోవడం వ్యర్థమని, రైతు బాగుంటేనే తెలంగాణ బాగుంటుందని ఆత్మపరిశీలన చేసుకోవాల్సిన అవసరం పాలకుల నైతిక బాధ్యత అని చెప్పవచ్చును.

ఇసుక లారీలు పరుగులు.! ధాన్యం లారీలు నిలుపుదల.! రైతన్న కన్నీరు ఎవరికీ కనిపించదా.!?

"ముందు ధాన్యం కొనుగోలు చేయండి.! అవసరమైతే ఇసుక లారీలను తాత్కాలికంగా బంద్ చేయండి..!!"

రాష్ట్రానికి ఇసుక కంటే, అన్నం ముఖ్యం.!

తెలంగాణ నేలపై ఇప్పుడు ఒక విచిత్ర పరిస్థితి కనిపిస్తోంది. నదుల్లో ఇసుక తరలించే లారీలు రాత్రింబవళ్లు పరుగులు తీస్తుంటే, రైతు చెమటతో పండించిన ధాన్యం మాత్రం కొనుగోలు కేంద్రాల వద్ద గుట్టలుగా పేరుకుపోతోందని, ఒకవైపు కోట్ల రూపాయల ఇసుక వ్యాపారం నిరాటంకంగా సాగుతుండగా, మరోవైపు అన్నదాత తన పంట అమ్ముకోలేక ఆవేదనతో కళ్ల నీళ్లు పెట్టుకుంటున్నాడని వాస్తవ దృశ్యాలను చూస్తునే ఉన్నాం. వానలు, అప్పులు, కరెంటు సమస్యలు, ఎరువుల భారం అన్నీ తట్టుకుని రైతు పండించిన ధాన్యం ఇప్పుడు కొనుగోలు కేంద్రాల వద్ద తడిసి ముద్దవుతోందని. రోజులు గడుస్తున్నా తూకం లేదు, టోకెన్ లేదు, మిల్లర్ల స్పందన లేదు, కానీ ఇసుక లారీలకు మాత్రం ఎలాంటి అడ్డంకులు లేకుండా రహదారులు తెరిచి ఉన్నాయని, ఈ పరిస్థితి రైతుల్లో తీవ్ర అసంతృప్తిని రగిలిస్తోందని చెప్పవచ్చును."రైతే రాష్ట్రానికి వెన్నెముక" అని చెప్పే ప్రభుత్వాలు, ఆ రైతు పంటను సకాలంలో కొనుగోలు చేయడంలో ఎందుకు విఫలమవుతున్నారని.!? అన్నదాత కష్టానికి విలువ ఇవ్వకుండా, మిల్లర్ల దోపిడీకి అవకాశం కల్పించడం ఏ పరిపాలనా ధోరణి? రైతు ధాన్యం తడిస్తే నష్టం రైతుదే, బస్తాలు చినిగితే నష్టం రైతుదే, తేమ శాతం పేరుతో కోతలు పెట్టినా నష్టపోయేది రైతన్న'నే, చివరకు అప్పులు, ఆవేదన, నిరాశ మాత్రమే రైతు చేతిలో మిగులుతున్నాయని సత్యం అందరికీ తెలిసిందే.ఈ నేపథ్యంలో రైతు సంఘాలు, ప్రజాసంఘాలు ఒకే డిమాండ్ చేస్తున్నాయి --- "ముందు ధాన్యం కొనుగోలు చేయండి, అవసరమైతే ఇసుక లారీలను తాత్కాలికంగా బంద్ చేయండి." ఎందుకంటే రాష్ట్రానికి ఇసుక కంటే అన్నం ముఖ్యం. నిర్మాణాలు కొన్ని రోజులు ఆగితే మళ్లీ మొదలవుతాయి, కానీ రైతు గుండె ఆగిపోతే ఆ కుటుంబం తిరిగి నిలబడదు అని రాష్ట్ర ప్రభుత్వానికి గుర్తుచేస్తున్నాం. రైతన్న కన్నీరు కేవలం ఒక కుటుంబ బాధ కాదు, అది సమాజానికి అరిష్టం.! రైతు ఏడిస్తే పల్లె ఏడుస్తుంది.! పల్లె ఏడిస్తే రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ దెబ్బతింటుంది.! రైతు ఆవేదనను రాజకీయంగా కాకుండా మానవీయంగా చూడాల్సిన అవసరం పాలకుల'పై ఉందని చెప్పవచ్చు.

ప్రభుత్వం వెంటనే స్పందించాలి:

ఎలాంటి ఆంక్షలు లేకుండా ధాన్యం కొనుగోలు చేపట్టాలి.

కొనుగోలు కేంద్రాల్లో వేగం పెంచాలి.

మిల్లర్ల అక్రమాలపై కఠిన చర్యలు తీసుకోవాలి.

రైతులకు తక్షణ చెల్లింపులు చేయాలి.

ధాన్యం రవాణాకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలి.

అన్నం పెట్టే రైతు నిలబడితేనే రాష్ట్రం నిలబడుతుంది.! రైతు గింజకు గౌరవం ఇవ్వని పాలన ఎంత గొప్పగా చెప్పుకున్నా ప్రజల గుండెల్లో నిల్వదని, ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరవాలి, రైతన్నకు అండగా నిలవాలని కోరుకుంటున్నాను.

## ఇరాన్‌తో ఒప్పందంపై తుది నిర్ణయం తీసుకోబోతున్నాం: ట్రంప్

(మొదటి పేజీ తరువాయి)

తీసుకోబోతున్నట్టు సంచలన ప్రకటన చేశారు. ఇరాన్ ఎప్పటికీ అణ్వాయుధాలను తయారు చేయబోమని హామీ ఇవ్వడంతో పాటు, హర్మ్యాజ్ జలసంధిని తిరిగి తెరవడం వంటి కఠిన షరతులను శు క్రవారం ఆయన నిర్దేశించారు. ఈ ఒప్పందానికి ఇరాన్ అంగీకరించిందా లేదా అనే దానిపై స్పష్టత ఇవ్వనప్పటికీ, తుది నిర్ణయం కోసం వైట్‌హౌస్‌లోని సిచ్యుయేషన్ రూమ్‌లో సమావేశమవుతున్నట్లు తెలిపారు.సోషల్ మీడియాలో చేసిన ఒక పోస్టులో ట్రంప్ ఈ వివరాలను వెల్లడించారు. "ఇరాన్ ఎప్పటికీ అణ్వాయుధాన్ని లేదా బాంబును కలిగి ఉండరాదని ఈ ఒప్పందంలో భాగంగా అంగీకరించాలి" అని ఆయన స్పష్టం చేశారు. ప్రపంచ ఇంధన సరఫరాలకు కీలకమైన హర్మ్యాజ్ జలసంధిని ఎలాంటి రుసుములు లేకుండా, నౌకల రాకపోకలకు తక్షణమే తెరవాలని డిమాండ్ చేశారు. అమెరికా నావికాదళ దిగ్బంధనం కారణంగా జలసంధిలో చిక్కుకున్న నౌకలు ఇకపై తమ ప్రయాణాన్ని కొనసాగించవచ్చని తెలిపారు. జలసంధిలో అమర్చిన మైన్‌లను ఇప్పటికే తొలగించామని, మిగిలిన వాటిని ఇరాన్ తొలగిస్తుందని పేర్కొన్నారు.సుమారు 11 నెలల క్రితం అమెరికా బీ2 బాంబర్ దాడి వల్ల పర్వతాల కింద కూరుకుపోయిన 'అణు ధూళి'గా పేర్కొంటున్న ఇంధన పదార్థాన్ని వెలికితీసి నాశనం చేస్తామని ట్రంప్ తెలిపారు. ఈ ఆపరేషన్‌ను ఇరాన్, అంతర్జాతీయ అణు ఇంధన సంస్థ (ఐఏఈఏ) సహకారంతో అమెరికా నిర్వహిస్తుందని వివరించారు. ఈ ఒప్పందంలో భాగంగా ఎలాంటి నగదు లావాదేవీలు ఉండవని ట్రంప్ స్పష్టం చేశారు. అంతగా ప్రాధాన్యం లేని ఇతర అంశాలపై అంగీకారం కుదిరిందని చెప్పినప్పటికీ, వాటి వివరాలను వెల్లడించలేదు.హర్మ్యాజ్ జలసంధికి సంబంధించిన ఏ పరిణామమైనా ప్రపంచ ఇంధన మార్కెట్లపై తీవ్ర ప్రభావం చూపుతుంది. ముఖ్యంగా, భారత్ తన ముడి చమురు అవసరాలలో ఎక్కువ భాగాన్ని ఈ ప్రాంతం నుంచే దిగుమతి చేసుకుంటున్నందున, ఇక్కడ జరిగే పరిణామాలు దేశ ఇంధన భద్రత, రవాణా ఖర్చులు, ద్రవ్యోల్బణంపై ప్రభావం చూపే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో అమెరికా-ఇరాన్ మధ్య కుదిరే ఏ ఒప్పందమైనా భారత్‌కు అత్యంత కీలకం కానుంది.

మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం


# హీరోయిన్ ఛాన్స్ పేరుతో రూ.60 లక్షల సైబర్ మోసం.. వైజాగ్ నేరగాడి వలలో డాక్టర్ భార్య!

**మన దునియా,విశాఖపట్నం/హైదరాబాద్,మే 29**

సినీ, సీరియల్ అవకాశాల పేరుతో అమాయకులను లక్ష్యంగా చేసుకుంటున్న సైబర్ మోసగాళ్లు మరోసారి భారీ మోసానికి పాల్పడ్డ ఘటన వెలుగులోకి వచ్చింది. సీరియల్‌లో హీరోయిన్‌గా అవకాశం ఇప్పిస్తామని నమ్మబలికి, తెలంగాణకు చెందిన ఓ ప్రముఖ వైద్యుడి భార్య నుంచి దాదాపు రూ.60 లక్షలు కాజేసిన ఘటన సంచలనం రేపుతోంది. ఈ కేసులో విశాఖపట్నానికి చెందిన ఓ వ్యక్తి కీలకంగా వ్యవహరించినట్లు సమాచారం.బాధితురాలు సీరియల్‌లు, వినోద రంగంపై ఆసక్తి కలిగి ఉండటాన్ని ఆసరాగా చేసుకున్న నిందితుడు, తనకు టెలివిజన్ రంగంలో పలువురితో పరిచయాలు ఉన్నాయని చెప్పి నమ్మించాడు. మొదట చిన్న మొత్తాల్లో డబ్బులు తీసుకుని, తర్వాత "ఆడిషన్, మేకోవర్, ప్రొడక్షన్ ఖర్చులు, సభ్యత్వ ఫీజులు" అంటూ విడతలవారీగా భారీగా డబ్బులు వసూలు చేసినట్లు తెలుస్తోంది.ఇక బాధితురాలి బ్యాంక్ ఖాతా నుంచి సుమారు రూ.22 లక్షల విలువైన కారును కొనుగోలు చేసినట్లు విచారణలో బయటపడింది. బాధితురాలి ఫిర్యాదు మేరకు తెలంగాణ పోలీసులు అప్రమత్తమై, కారును విక్రయించిన షోరూమ్‌కు వెళ్లిన నగదు లావాదేవీలపై అనుమానం వ్యక్తం చేస్తూ సంబంధిత బ్యాంక్ అకౌంట్‌ను తాత్కాలికంగా ఫ్రీజ్ చేసినట్లు సమాచారం.అకౌంట్ ఫ్రీజ్ కావడంతో ఇబ్బందులు ఎదుర్కొన్న




కార్ల షోరూమ్ యాజమాన్యం, తాము చట్టబద్ధంగా వాహనం విక్రయించామని చెబుతూ విశాఖ పోలీసులను ఆశ్రయించినట్లు తెలిసింది. దీంతో కేసు మరింత మలుపు తిరిగింది. డబ్బుల లావాదేవీలు, కాల్ రికార్డులు, బ్యాంక్ ట్రాన్సాక్షన్లు, సోషల్ మీడియా చాటింగ్ ఆధారంగా పోలీసులు దర్యాప్తు వేగవంతం చేసినట్లు సమాచారం.ఇటీవలి కాలంలో సినిమా అవకాశాలు, మోడలింగ్, టీవీ సీరియల్ ఛాన్స్‌లు, సోషల్ మీడియా ప్రమోషన్ పేర్లతో మోసాలు పెరుగుతున్నాయి.


# తెలుగు రాష్ట్రాలకు వాతావరణ శాఖ గుడ్ న్యూస్.. ఈ సారి సాధారణం కంటే ఎక్కువ వర్షాలు

**మన దునియా,హైదరాబాద్:మే 29**

ఓవైపు ఎండలు, మరోవైపు వానలు, సూపర్ ఎల్నీనో అంటూ వస్తున్న వార్తలతో సతమతమవుతున్న తెలుగు రాష్ట్రాల ప్రజలకు వాతావరణ శాఖ గుడ్ న్యూస్ చెప్పింది.ఈ ఏడాది సాధారణం కంటే ఎక్కువ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ అంచనా వేసింది. 2026 నైరుతి రుతుపవనాల కాలానికి సంబంధించి ఐఎండీ ఈరోజు తన తుది దీర్ఘకాలిక వాతావరణ అంచనాలను విడుదల చేసింది. ఈ సీజన్‌లో తెలంగాణలో సాధారణం, అంత కంటే ఎక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉన్నట్లు తెలిపింది.ముఖ్యంగా రాజధాని హైదరాబాద్‌తో కూడిన మధ్య తెలంగాణ ప్రాంతాల్లో ఈసారి భారీ వర్షాలు కురిసే సూచనలు కనిపిస్తున్నాయి. అటు ఆంధ్రప్రదేశ్‌లోని మధ్య కోస్తా ప్రాంతాల్లో కూడా రుతుపవనాల ప్రభావం అనుకూలంగా ఉండనుందని వాతావరణ శాఖ అంచనా వేసింది. ఈ వర్షాలు ఉభయ రాష్ట్రాల్లోని వ్యవసాయ రంగానికి, తాగునీరు, భూగర్భ జల వనరుల పునరుద్ధరణకు ఎంతో ఊరటనిస్తాయని నిపుణులు భావిస్తున్నారు.

**దేశవ్యాప్తంగా 'సూపర్ ఎల్ నినో' ఆందోళన**

తెలుగు రాష్ట్రాలకు సానుకూల అంచనాలు ఉన్నప్పటికీ, దేశవ్యాప్త పరిస్థితి మాత్రం కొంత ఆందోళనకరంగానే ఉండేలా కనిపిస్తున్నట్లు ఐఎండీ అంచనా



వేసింది. పసిఫిక్ మహాసముద్రంలో బలపడుతున్న 'సూపర్ ఎల్ నినో' ప్రభావం కారణంగా దేశంలోని ఇతర ప్రాంతాలలో ఈ ఏడాది సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే ప్రమాదం ఉందని ఐఎండీ హెచ్చరించింది. ఇది దేశవ్యాప్తంగా రుతుపవనాల విస్తరణ పై ప్రతికూల ప్రభావం చూపే అవకాశం ఉంది. వాతావరణంలో నెలకొన్న ఈ అనిశ్చితి దృష్ట్యా, లభించే ప్రతి నీటి చుక్కను ఆచితూచి, పొదుపుగా వాడుకోవాలని వాతావరణ నిపుణులు సూచిస్తున్నారు.

# జ్యోతిష్యం పేరుతో సైబర్ వల.. సోషల్ మీడియాలో అమాయకులే టార్గెట్!

**ఆన్‌లైన్ తంత్ర సేవల పేరుతో లక్షల్లో దోపిడీ.. వ్యక్తిగత వివరాలతో బ్లాక్‌మెయిల్ చేస్తున్న కేటుగాళ్లు**

**మన దునియా,హైదరాబాద్,మే 29**

ఆర్థిక ఇబ్బందులు, కుటుంబ కలహాలు, ప్రేమ వ్యవహారాలు, వ్యాపార నష్టాలు, ఆరోగ్య సమస్యలతో మానసికంగా కుంగిపోతున్న ప్రజలను లక్ష్యంగా చేసుకుని సైబర్ కేటుగాళ్లు కొత్త మోసాలకు తెరలేపుతున్నారు. సోషల్ మీడియాను వేదికగా చేసుకుని "జ్యోతిష్య పరిష్కారం", "తంత్ర పూజలు", "వశీకరణ", "గ్రహదోష నివారణ", "వెంటనే సమస్యల పరిష్కారం" పేర్లతో అమాయకులను మోసం చేస్తున్న ఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయి.ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, యూట్యూబ్, వాట్సాప్ వంటి సోషల్ మీడియా వేదికల్లో నకిలీ ఖాతాలు తెరిచి ఆకర్షణీయ ప్రకటనలు ఇస్తూ బాధితులను తమ వలలోకి దింపుతున్నట్లు సైబర్ నిపుణులు చెబుతున్నారు. "24 గంటల్లో సమస్య పరిష్కారం", "కుటుంబ కలహాలకు శాశ్వత పరిష్కారం", "ప్రేమలో విజయం", "వ్యాపార లాభాలు" వంటి హామీలతో మోసగాళ్లు ప్రజలను నమ్మిస్తున్నారు.మొదట తక్కువ మొత్తంలో ఫీజు తీసుకుని నమ్మకం కలిగించే ప్రయత్నం చేసే కేటుగాళ్లు, ఆ తర్వాత "గ్రహదోషం తీవ్రంగా ఉంది", "ప్రత్యేక పూజ చేయాలి", "తంత్ర క్రియలు నిర్వహించాలి" అంటూ విడతల వారీగా వేల నుంచి లక్షల రూపాయల వరకు వసూలు చేస్తున్నట్లు పలు ఫిర్యాదుల్లో వెల్లడైంది.ఇంతటితో ఆగకుండా, బాధితులు తమ వ్యక్తిగత సమస్యలు, కుటుంబ వివరాలు, ఫోటోలు, ఫోన్ నంబర్లు పంచుకున్న సందర్భాలను ఆసరాగా చేసుకుని డబ్బులు ఇవ్వని వారిని బ్లాక్‌మెయిల్ చేస్తున్న ఘటనలు కూడా వెలుగుచూస్తున్నాయి. కొందరికి అసభ్యకర సందేశాలు పంపడం, వ్యక్తిగత సమాచారాన్ని బయటపెడతామంటూ బెదిరింపులకు పాల్పడుతున్నట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది.సైబర్ నేరాలపై నిఘా పెంచిన అధికారులు ప్రజలకు కీలక సూచనలు చేస్తున్నారు. సోషల్ మీడియాలో కనిపించే జ్యోతిష్య ప్రకటనలను గుడ్డిగా నమ్మవద్దని, తెలియని వ్యక్తులకు డబ్బులు పంపకూడదని హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా బ్యాంక్ వివరాలు, ఓటీపీలు, వ్యక్తిగత ఫోటోలు లేదా కుటుంబ సమాచారం అపరిచితులతో పంచుకోవద్దని సూచిస్తున్నారు.ఏదైనా అనుమానాస్పద మోసం ఎదురైతే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌ను లేదా సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ 1930 ను సంప్రదించాలని, అలాగే అధికారిక సైబర్ ఫిర్యాదు వేదికలో ఫిర్యాదు నమోదు చేయాలని పోలీసులు సూచిస్తున్నారు.

ప్రజలకు హెచ్చరిక

"సమస్యలకు పరిష్కారం పేరుతో డబ్బులు అడిగే ఆన్‌లైన్ జ్యోతిష్య సేవలను నమ్మే ముందు ఒకసారి ఆలోచించండి. మోసగాళ్ల మాటలకు లోనైతే ఆర్థికంగా మాత్రమే కాదు.. మానసికంగా కూడా నష్టపోయే ప్రమాదం ఉంది."




## కరీంనగర్ జిల్లా కలెక్టర్‌ను కలిసిన ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

**హుజురాబాద్ నియోజకవర్గ సమస్యలపై వినతి,**

**మన దునియా హుజురాబాద్ నియోజకవర్గం**



హుజురాబాద్ నియోజకవర్గ ప్రజలు ఎదుర్కొంటున్న పలు కీలక సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతూ హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఈరోజు కరీంనగర్ జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా హుజురాబాద్ పట్టణం, జమ్మికుంట పట్టణం సహా నియోజకవర్గంలోని హుజురాబాద్, జమ్మికుంట, వీణవంక, ఇల్లంతకుంట, కమలాపూర్ మండలాల్లో నెలకొన్న తీవ్రమైన తాగునీటి సమస్యపై ఎమ్మెల్యే ప్రత్యేకంగా దృష్టి సారించారు. వేసవి తీవ్రతతో ప్రజలు నీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టి ప్రతి గ్రామానికి, ప్రతి కాలనీకీ తాగునీరు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.అలాగే రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేసిన దళితబంధు పథకం రెండో విడతను త్వరితగతిన ప్రారంభించి అర్హులైన లబ్ధిదారులకు అందించాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. పేద కుటుంబాలకు ఈ పథకం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, ఆలస్యం చేయకుండా అమలు ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు.నియోజకవర్గ అభివృద్ధికి కీలకమైన వీణవంక మండల కేంద్రంలోని డబుల్ రోడ్డు, రాచపల్లి రోడ్డు, పోతిరెడ్డిపల్లి రోడ్డు, కోర్కల్ రోడ్డు, నాగంపేట రోడ్ల అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ రోడ్ల దుస్థితి కారణంగా ప్రజలు, రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.రైతులు పండించిన మక్కజొన్న కొనుగోళ్లలో ఎదురవుతున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఎమ్మెల్యే కోరారు. కొనుగోలు కేంద్రాల్లో సరైన సౌకర్యాలు కల్పించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని తెలిపారు.అదేవిధంగా డబల్ బెడ్రూమ్,ఇళ్ల పంపిణీని పూర్తిగా పారదర్శకంగా నిర్వహించి నిజమైన అర్హులైన పేద కుటుంబాలకు అందజేయాలని కోరారు. ఇందిరమ్మ ఇళ్ల పథకంలో కూడా రాజకీయాలకు అతీతంగా నిజమైన పేదలను గుర్తించి ఎంపిక చేయాలని సూచించారు.హుజురాబాద్ పట్టణ ప్రజలు ఎదుర్కొంటున్న పలు స్థానిక సమస్యలను కూడా కలెక్టర్‌కు వివరించిన ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు.

## ధాన్యం కొనుగోళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోర వైఫల్యం

**బీఆర్ఎస్ యువజన నాయకులు బందెల ప్రేమ్ సాగర్ ఆగ్రహం**

**ఖానాపూర్ ఆర్సి మన దునియా,మే; 29.**



మంచిర్యాల జిల్లా జన్నారం మండలం పొనకల్ పీఎస్సీఎస్ వద్ద కొనుగోలు కేంద్రాన్ని బీఆర్ఎస్ యువజన నాయకులు సందర్శించి రైతుల సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ యువజన నాయకులు బందెల ప్రేమ్ సాగర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ధాన్యం కొనుగోళ్ల విషయంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు.రైతులు కష్టపడి పండించిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో నెలన్నర రోజులుగా పేరుకుపోయి వర్షాలకు తడిసి నష్టపోతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. సంచుల కొరత, రవాణా సమస్యలు, అధికారుల నిర్లక్ష్యంతో అన్నదాతలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఒకవైపు ఎండలు, మరోవైపు అకాల వర్షాలతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని, కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కుప్పలు వానలకు తడిసి ముద్దవుతున్నాయని అన్నారు. రైతులు రోడ్డుపైకి వచ్చి నిరసనలు తెలుపుతున్నా కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించకపోవడం దురదృష్టకరమని పేర్కొన్నారు.ప్రభుత్వం వెంటనే స్పందించి రైతుల ధాన్యాన్ని యుద్ధ ప్రాతిపదికన కొనుగోలు చేసి గోదాములకు తరలించాలని డిమాండ్ చేశారు. రైతులకు ఎలాంటి నష్టం కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో దుమ్మల్ల ఎల్లయ్య, ఐలవేణి రవి, కొండుకూరి ప్రశాంత్, కొండపల్లి మహేష్, రైతులు మరియు బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## జూన్ 2 నుంచి యమునా నది పుష్కరాలు!

**మన దునియా,హైదరాబాద్:మే 29**



హిందూ సంప్రదాయం లో పుష్కరాలకు ఎంతో ప్రత్యేకమైన స్థానం ఉంది. దేవ గురువు బృహస్పతి ఒక రాశి నుంచి మరొక రాశిలోకి ప్రవేశించిన ప్పుడు, ఆ రాశికి అనుసంధానమైన పవిత్ర నదికి పుష్కర మహోత్సవాలు ప్రారంభమవుతాయి. ప్రతి నదికి 12 సంవ త్సరాలకు ఒకసారి ఈ పుష్కరాలు వస్తాయి. గురుడు కర్కాటక రాశిలో ప్రవేశించే సంద ర్భంగా యమునా నది పుష్కరాలు నిర్వహిం చబడతాయి. ఈ పవి త్ర కాలంలో లక్షలాది మంది భక్తులు యమునా తీరాలకు చేరుకుని స్నానాలు, పూజలు, దానధర్మా లు నిర్వహిస్తారు.పుష్కరాల్లో తొలి 12 రోజులను ఆది పుష్క రాలు, చివరి 12 రోజు లను అంత్య పుష్కరా లు అని పిలుస్తారు. ఈ సమయంలో యమునా నదిలో స్నానం చేయడం ద్వారా పాప విమో చనం కలుగుతుందని, పితృదోషాలు తొలగు తాయని భక్తుల విశ్వాసం.. ఈ ఏడాది యమునా పుష్కరాలు జూన్ 2, మంగళవారం ప్రారంభమై జూన్ 13, శనివారంతో ముగుస్తాయి.

మన దునియా

మన అక్షరం - మన ప్రపంచం

## రోటిగూడ గల్ఫ్ కార్మికుల నుంచి నిరుపేద కుటుంబానికి రూ.32,500 ఆర్థిక సాయం




**ఖానాపూర్ ఆర్సి మన దునియా ,మే; 29.**

మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలోని రోటిగూడ గ్రామానికి చెందిన ఒడ్డేటి మల్లేష్ అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మృతి చెందడం గ్రామంలో విషాదాన్ని నింపింది. కుటుంబానికి ఆధారంగా ఉన్న మల్లేష్ మృతి చెందడంతో ఆయన భార్యతో పాటు కుటుంబ సభ్యులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికే నలుగురు కుమార్తెల పెళ్లిళ్లు జరిగి ఉండగా, కుటుంబ పరిస్థితి మరింత దయనీయంగా మారింది. ఈ విషయం తెలుసుకున్న రోటిగూడ గ్రామానికి చెందిన గల్ఫ్ కార్మికుడు ఉప్పు సురేష్, మల్లేష్ కుటుంబ పరిస్థితిని రోటిగూడ గల్ఫ్ కార్మికుల దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన గల్ఫ్ కార్మికులు మానవతా దృక్పథంతో ముందుకు వచ్చి రూ. 32,500 ఆర్థిక సహాయాన్ని సమీకరించారు. అయితే ఆ సహాయం అందించేలోపే మల్లేష్ మృతి చెందడం అందరినీ కలచివేసింది. అనంతరం సేకరించిన నగదును ఆయన భార్యకు అందజేసి కుటుంబానికి అండగా నిలిచారు. ఈ సందర్భంగా గల్ఫ్ కార్మికులు మాట్లాడుతూ, కష్టకాలంలో నిరుపేద కుటుంబాలకు తోడుగా నిలవడం తమ సామాజిక బాధ్యత అని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రోటిగూడ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి వ్యవస్థాపకుడు సేపూరి గోపాల్, అధ్యక్షుడు ఉప్పు తిరుపతి, ఉపాధ్యక్షుడు పులిశెట్టి లవన్ కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ పాలాజీ శ్రీనివాస్, అకౌంటెంట్ ఉప్పు మల్లేశం, ప్రచార కార్యదర్శి ఒడ్డేటి రమేష్, సలహాదారు ఉప్పు కిరణ్, ఉప్పు నరేష్, పులిశెట్టి భగత్ తదితరులు పాల్గొన్నారు.

## హైకోర్టులకు సుప్రీంకోర్టు పలు కీలక మార్గదర్శకాలు జారీ!


**మన దునియా,న్యూఢిల్లీ:మే 29**

జస్టిస్ డిలేడ్,ఈజ్ జస్టిస్ డినైడ్, ఈ సూత్రాన్ని మరోసారి గుర్తు చేసింది సుప్రీం కోర్టు, ఈ క్రమంలో.. దేశవ్యాప్తంగా ఉన్న హైకోర్టులకు కీలక మార్గదర్శకాలు జారీ చేసింది, కేసుల విచారణ పూర్తయి, జడ్జిమెంట్ రిజర్వ్ చేసిన 3 నెలలలోపు ఖచ్చితంగా తీర్పు చెప్పాలని తేల్చి చెప్పింది. తీర్పుల వెల్లడిలో జరుగుతున్న ఆలస్యాన్ని అరికట్టేం దుకు రాజ్యాంగం ఇచ్చిన అధికారాన్ని ప్రయోగించింది, రాజ్యాంగంలోని ఆర్టికల్ 142 కింద తనకు సంక్రమించిన అసాధారణ అధికారా లను ఉపయోగించి దేశంలోని అన్ని హైకోర్టులకు కచ్చితంగా కట్టుబడి ఉండవల సిన పలు కీలక మార్గ దర్శకాలను సుప్రీం కోర్టు శుక్రవారం జారీ చేసింది.. బెయిల్ ఉత్తర్వులను వీలైనంత వరకు మరు సటి రోజే ప్రకటించాల ని, అదే రోజు జైలుకు పంపాలని ఆదేశించిం ది. బెయిల్ వచ్చిన అండర్ ట్రయల్ ఖైదీలను అదే రోజు లేదా?మరుసటి రోజు కల్లా విడుదల చేయాలని తెలిపింది. తీర్పు రిజర్వ్ చేసిన తేదీని హైకోర్టు వెబ్‌సైట్‌లో స్పష్టంగా ప్రదర్శించాలని అంది. కోర్టులో ముఖ్యాంశం ప్రకటించిన 7 రోజుల్లో గా పూర్తి కారణాలతో కూడిన తీర్పును అప్‌లోడ్ చేయాలని ఆదేశించింది. 30 రోజుల్లోగా తీర్పు కార ణాలను వెబ్‌సైట్‌లో పెట్టకపోతే.. ఆ కేసు ను వేరే కొత్త బెంచ్‌కు బదిలీ చేయవచ్చునని తెలిపింది,ఈ ఉత్తర్వులను అన్ని హైకోర్టులకు చెందిన ప్రధాన న్యాయమూ ర్తుల ముందు ఉంచా లని రిజిస్ట్రార్ జన రల్స్‌కు సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఆలస్యమైన తీర్పు అనేది న్యాయమే కాదని ధర్మాసనం అభిప్రాయ పడింది.




## వంతెన కూలి ఆరుగురు కార్మికులు మృతి!

**మన దునియా,ఉత్తరప్రదేశ్,హమీర్‌పూర్ జిల్లా:మే 29**



తుఫాన్ కారణంగా శుక్రవారం తెల్లవారు జామున పెను ప్రమా దం చోటు చేసుకుంది ఉత్తరప్రదేశ్‌లోని హమీర్‌పూర్ జిల్లాలో అత్యంత విషాదకర మైన ఘటన జరిగింది, బెట్వా నదిపై నిర్మాణం లో ఉన్న ఒక భారీ వంతెన అకస్మాత్తుగా కూలిపోవడంతో ఆరుగురు కార్మికులు ప్రాణాలు కోల్పోయా రు. ఈ ఘోర ప్రమా దంలో మరికొందరు కార్మికులు శిథిలాల కింద చిక్కుకున్నట్లు తెలుస్తోంది. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. హమీర్‌పూర్ జిల్లా కురారా పోలీస్ స్టేషన్ పరిధిలోని మోర్కందర్ పర్సాని నుండి నైతి గ్రామం వరకు బెట్వా నదిపై కొత్త వంతెన నిర్మాణం జరుగుతోం ది. ఎప్పటిలాగే కార్మికులు గురువారం రాత్రి సమయంలో కూ డా పనుల్లో నిమగ్నమ య్యారు. అయితే, శుక్రవారం తెల్లవారు జామున సుమారు 3 గంటల ప్రాంతంలో వాతావరణం ఒక్క సారిగా మారిపోయిం ది. తీవ్రమైన తుఫాను, బలమైన ఈదురు గాలులు వీచాయి. ఈ ప్రకృతి బీభత్సానికి నిర్మాణంలో ఉన్న వంతెన ఒక్కసారిగా తట్టుకోలేకపోయింది. వంతెనకు సంబంధిం చిన భారీ షట్టరింగ్, స్లాబ్‌లు, పిల్లర్లు ఒక్కసారిగా కుప్ప కూలిపోయాయి. ఆ సమయంలో వంతెన కింద, పక్కన పనిచే స్తున్న కార్మికులపై ఈ భారీ కాంక్రీట్ శిథిలాలు పడ్డాయి. దాంతో వారు బయట కు రాలేక, అక్కడికక్క డే శిథిలాల కింద కూరుకుపోయారు. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు అధికారులకు సమా చారం అందించారు. సమాచారం అందుకు న్న వెంటనే పోలీసు లు, జిల్లా యంత్రాం గం, మరియు విపత్తు నిర్వహణ సహాయక బృందాలు రంగంలోకి దిగాయి. చీకటిగా ఉండటం, వాతావరణం అనుకూలించకపోవడంతో సహాయక చర్యలకు మొదట్లో తీవ్ర ఆటంకం కలిగిం ది. అయినప్పటికీ, అధికారులు రాత్రంతా శ్రమించి జేసీబీలు, గ్యాస్ కట్టర్ల సహా యంతో శిథిలాలను తొలగించే ప్రయత్నం చేస్తున్నారు.

## రైతు సమస్యల పరిష్కారానికి క్షేత్రస్థాయిలో ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ఐపీఎస్ పర్యటన





**మన దునియా,జయశంకర్ భూపాలపల్లి:మే29**

ఈ రోజు భూపాలపల్లి జిల్లా గోర్లవీడు గ్రామంలోని వెంకటేశ్వర ఆగ్రో ఇండస్ట్రీస్ రైస్ మిల్లును జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ఐపీఎస్, భూపాలపల్లి డీఎస్పీ సంపత్ రావు, సీఐ నరేష్ కుమార్‌లతో కలిసి పరిశీలించారు. మిల్లులో వడ్ల నిల్వ, ప్రాసెసింగ్ విధానం, రోజుకు ఎంత మేర వడ్లు స్వీకరిస్తున్నారనే అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రైతుల నుండి సాధ్యమైనంత ఎక్కువ వడ్లను పారదర్శకంగా కొనుగోలు చేయాలని సూచించడం జరిగింది. అలాగే రానున్న రోజుల్లో వర్షాలు వచ్చే అవకాశం ఉన్నందున వడ్ల లోడింగ్, అన్‌లోడింగ్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేసి రైతులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని రైస్ మిల్ యాజమాన్యానికి సూచించారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని వడ్ల కొనుగోలు కేంద్రాలు, రైస్ మిల్లులను స్థానిక పోలీస్ అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. రోజువారీ వడ్ల కొనుగోలు, ఎగుమతులపై నివేదికలు సిద్ధం చేసి ఉన్నతాధికారులకు పంపించాలని ఆదేశించారు.

## తాటి వనాన్ని దగ్ధం చేసిన వారిపై కేసు నమోదు చేయాలి





### మోకుదెబ్బ రమేష్ గౌడ్ డిమాండ్

**మన దునియా చెన్నారావుపేట, లింగగిరి:మే29**

చెన్నారావుపేట మండలం లింగగిరి లో తాటి చెట్లను కావాలనే దగ్ధం చేసిన కడగండ్ల పెద్ద యాకయ్య పై కేసు నమోదు చేయాలనీ గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ డిమాండ్ చేశారు. లింగగిరి గ్రామంలో ఉన్న తాటి వనాన్ని యాకయ్య అనే వ్యక్తి తగులబెట్టడంతో సుమారు 20 తాటి చెట్లు పూర్తిగా కాలిపోయా యని ఆవేదన వ్యక్తం చేశారు. కాలిపోయిన తాటి వనాన్ని గౌడ కులస్తులతో కలిసి శుక్రవారం పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా మోకుదెబ్బ రమేష్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యా ప్తంగా గౌడ కులస్తులకు జీవ నాదారమైన తాటి,ఈత చెట్లను కాంట్రాక్టర్లు,రియల్ ఎస్టేట్ వ్యాపా రులు,భూస్వాములు ఇష్టా రీతిన నరికి వేయడం,దగ్ధం చేయ డం చేస్తున్నారని రమేష్ గౌడ్ ఆరోపిం చారు. నిజామాబాద్ జిల్లా బీంగల్ మండలం ముజుకూరు గ్రామంలో వెయ్యి ఈత చెట్లను జేసీబీ సహా యంతో ఓజ్జమ్ భూమేష్ తొల గించ్చాడాన్నారు. హన్మకొండ జిల్లా కమలాపురం మండల కేంద్రంలో 1000,శనిగరంలో 200,గునిపర్తిలో 800 తాటి,ఈత చెట్లు అగ్ని కి ఆహతయ్యాయ న్నారు. లింగగిరి లో యాకయ్య కావాలనే తాటి చెట్లకు నిప్పంటిం చించడం జరిగిందన్నారు. సొంత భూమిలో ఉన్న తాటి,ఈత చెట్ల ను నరకాలంంటేఆబకారి,రెవెన్యూ అధికారుల అనుమతి అవసరం. అలాంటిది ఎవరి అనుమతి లేకుండా 20 తాటి చెట్లను యాకయ్య దగ్ధం చేయడం దారుణమైన చర్య అని అన్నారు. ఈ ప్రమాదం కారణంగా వాటి మీద ఆధారపడి బతుకుతున్న గౌడ కులస్థులు తమ జీవనోపాధిని కోల్పోయారన్నారు. ఈ విషయమై ఇప్పటికే స్థానిక పోలీసులకు,అబ కారి శాఖ అధికారులకు రాతపూ ర్వకంగా ఫిర్యాదు చేసినట్లు రమేష్ గౌడ్ తెలిపారు. ఇప్పటికైనా ఆబకారి శాఖ, పోలీస్ అధికారులు వెంటనే స్పందించి నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని,నష్ట పోయిన గీత కాత్మికులకు న్యాయం చేయాలని రమేష్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మోకుదెబ్బ చెన్నారావు పేట మండల అధ్యక్షులు గోడిశాల మల్లయ్య గౌడ్,లింగగిరి గౌడ సంఘం అధ్యక్షులు పులి రమేష్ గౌడ్,ఉపాధ్యక్షులు బూర్గు శ్రీనివాస్, అమీనాబాద్ గౌడ సంఘం అధ్యక్షులు అంబాల శ్రీనివాస్ గౌడ్,ఉపాధ్యక్షులు బూడిద చిన్న వెంకటేశ్వర్లు గౌడ్,పూజరి శ్రీనివాస్ గౌడ్,డైరెక్టర్లు గంగపురపు వెంకన్న, పులి అశోక్ గౌడ్,పరకాల రాజన్న గౌడ్,సట్ల నవీన్ గౌడ్,గట్టు వెంకటేశ్వర్లు గౌడ్,సప్పిడి సాగర్ గౌడ్,గట్టు ఎల్లాగౌడ్,పులి శోభన్ గౌడ్,మంద అఖిల్ గౌడ్,పులి సుమన్ గౌడ్,విలాసారాపు ఎల్లా గౌడ్,గంగాపురపు రాంబాబు గౌడ్,బొల్లెపెల్లి రాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మన దునియా
మన అక్షరం – మన ప్రపంచం




# ఉమ్మడి వరంగల్‌లో ఇంటర్ డిఫెన్స్ అకాడమీలకు పెరిగిన క్రేజ్

**బీటెక్‌పై తగ్గిన నమ్మకం.యువత ఉద్యోగమే లక్ష్యం**

**ఆర్మీ, ఎయిర్‌ఫోర్స్, నేవీ, ఎన్‌డీఏలపై విద్యార్థుల దృష్టి**

**మన దునియా,ఉమ్మడి వరంగల్ జిల్లా:మే29**



ఉమ్మడి వరంగల్ జిల్లాలో పదో తరగతి పూర్తిచేసిన విద్యార్థులు ఇప్పుడు భారీగా డిఫెన్స్ విద్య వైపు మొగ్గుచూపుతున్నారు. ఒకప్పుడు ఇంటర్ తర్వాత ఇంజినీరింగ్, బీటెక్ కోర్సులకే ఎక్కువ ప్రాధాన్యం ఉండగా ప్రస్తుతం పరిస్థితి పూర్తిగా మారుతోంది. బీటెక్ పూర్తి చేసినా ఉద్యోగాల కోసం సంవత్సరాల తరబడి ఎదురుచూడాల్సి వస్తోందనే అభిప్రాయం తల్లిదండ్రులు, విద్యార్థుల్లో పెరుగుతోంది. దీంతో ఇంటర్ నుంచే డిఫెన్స్ శిక్షణ తీసుకుని త్వరగా ఉద్యోగావకాశాలు పొందాలనే ఆలోచన పెరుగుతోంది.ఇంటర్మీడియట్‌తో పాటు ప్రత్యేక డిఫెన్స్ కోచింగ్ తీసుకుంటే ఆర్మీ, ఎయిర్‌ఫోర్స్, నేవీ, పారా మిలిటరీ దళాలు, ఎన్‌డీఏ వంటి విభాగాల్లో అవకాశాలు పొందవచ్చని విద్యార్థులు భావిస్తున్నారు. అదే సమయంలో ఎంసెట్ రాసి బీటెక్ వైపు వెళ్లే అవకాశం కూడా ఉండటంతో డిఫెన్స్ కోర్సులను భవిష్యత్‌కు భరోసాగా చూస్తున్నారు.ఇటీవల వరంగల్‌లో నిర్వహించిన "వరంగల్ ఇంటర్మీడియట్ డిఫెన్స్ అకాడమీ" ప్రారంభోత్సవానికి ప్రముఖ విద్యాసంస్థల అధినేత వరదరెడ్డి హాజరుకాగా విద్యార్థులు, తల్లిదండ్రుల నుంచి విశేష స్పందన లభించింది. అకాడమీ విధానం, శిక్షణా విధానంపై పలువురు ప్రశంసలు కురిపించారు.డిఫెన్స్ కోర్సులపై ఆసక్తి పెరుగుతుండటంతో జిల్లాలోని అనేక ప్రైవేట్ ఇంటర్మీడియట్ కళాశాలలు కూడా "ఇంటర్‌తో పాటు డిఫెన్స్ అకాడమీ సౌకర్యం" అంటూ ప్రత్యేక ప్రచారం నిర్వహిస్తున్నాయి. విద్యార్థులను ఆకర్షించేందుకు ఫిజికల్ ట్రైనింగ్, ఎన్‌డీఏ కోచింగ్, హాస్టల్ సదుపాయాలు, ప్రత్యేక గ్రౌండ్ ప్రాక్టీస్ వంటి సౌకర్యాలు కల్పిస్తున్నట్లు వెల్లడిస్తున్నాయి.ప్రస్తుతం ఉమ్మడి వరంగల్ జిల్లాలో డిఫెన్స్ విద్య ఒక ట్రెండ్‌గా మారింది. ఉద్యోగ భద్రతతో పాటు దేశసేవ చేసే అవకాశం ఉండటంతో గ్రామీణ ప్రాంతాల విద్యార్థులతో పాటు పట్టణ యువత కూడా ఈ దిశగా అడుగులు వేస్తున్నారని విద్యావేత్తలు పేర్కొంటున్నారు.

# రౌడీ షీటర్ల పట్ల కఠినంగా వ్యవహరించండి: పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్

**మన దునియా,వరంగల్:మే29**

చట్టవ్యతిరేక చర్యలకు పాల్పడుతూ సాధారణ ప్రజలను ఇబ్బందులకు గురిచేసే రౌడీ షీటర్ల పట్ల కఠిన చర్యలు తీసుకోవాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ అధికారులను ఆదేశించారు.నెలవారీ నేర సమీక్షా సమావేశంలో భాగంగా శుక్రవారం కిట్స్ కళాశాలలో కమిషనర్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్‌కు చెందిన అధికారులు పాల్గొన్న ఈ సమావేశంలో శాంతిభద్రతల పరిరక్షణ, నేర నియంత్రణపై పలు కీలక సూచనలు చేశారు.ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో రౌడీ షీటర్లకు నిర్వహించే కౌన్సిలింగ్‌కు వంద శాతం హాజరు ఉండేలా చూడాలని, ప్రతి నెల ఒకసారి స్టేషన్ అధికారులు వ్యక్తిగతంగా రౌడీ షీటర్ల ఇళ్లను సందర్శించి వారి స్థితిగతులను తెలుసుకోవాలని సూచించారు. తనిఖీ సమయంలో అందుబాటులో లేని వారి కదలికలపై సమాచారం సేకరించాలని ఆదేశించారు.రాత్రి వేళల్లో అక్రమంగా నడిచే "బెల్ట్ షాపులను మూసివేయించాలని", ఆదేశాలు పాటించని వారిపై కేసులు నమోదు చేయడం లేదా బైండోవర్ చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. నిర్ణీత సమయాల్లో షాపులు మూసివేయించే బాధ్యత సంబంధిత స్టేషన్ అధికారులదేనని పేర్కొన్నారు.అధిక రద్దీ ఉన్న ప్రాంతాలను గుర్తించి "రాత్రి సమయంలో ముమ్మర పెట్రోలింగ్" నిర్వహించాలని, రోడ్లపై జన్మదిన వేడుకలు నిర్వహించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇతర ప్రాంతాల నుంచి వచ్చి ఇళ్లలో, వ్యాపార సంస్థల్లో పనిచేసే వారి వివరాలతో పాటు హాస్టళ్ల నిర్వహణకు సంబంధించిన సమాచారాన్ని కూడా స్థానిక పోలీసులు సేకరించాలని తెలిపారు.ప్రతి పోలీస్ స్టేషన్ అధికారి ఉదయం 9 గంటల నుంచి ప్రజలకు అందుబాటులో ఉండాలని, నేరస్థుల అరెస్టులో నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ద్విచక్ర వాహనాల చోరీ కేసులను వెంటనే నమోదు చేయాలని, పెట్రోలింగ్ వాహనాల పనితీరును క్షేత్రస్థాయిలో సమీక్షించాలని సూచించారు."మీ ఉద్యోగానికి మీరు న్యాయం చేస్తే ప్రజలకు న్యాయం చేసినట్టే" అని పోలీస్ కమిషనర్ పేర్కొన్నారు.అనంతరం పెండింగ్ కేసులు, నేరస్తుల అరెస్టులు, దర్యాప్తు పురోగతి, నేర నియంత్రణ చర్యలు, ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సమావేశంలో డీసీపీలు అకింత్ కుమార్, దార కవిత, రాజమహేంద్ర నాయక్, అదనపు డీసీపీలు రవి, ప్రభాకర్ రావు, బాల స్వామి, సురేష్ కుమార్ తో పాటు ఏసీపీలు, ఇన్‌స్పెక్టర్లు, ఎస్ఐలు పాల్గొన్నారు.


# ఉమ్మడి వరంగల్‌లో ఇంటర్ డిఫెన్స్ అకాడమీలకు పెరిగిన క్రేజ్

**బీటెక్‌పై తగ్గిన నమ్మకం.యువత ఉద్యోగమే లక్ష్యం**

**ఆర్మీ, ఎయిర్‌ఫోర్స్, నేవీ, ఎన్‌డీఏలపై విద్యార్థుల దృష్టి**

**మన దునియా**

ఉమ్మడి వరంగల్ జిల్లాలో పదో తరగతి పూర్తిచేసిన విద్యార్థులు ఇప్పుడు భారీగా డిఫెన్స్ విద్య వైపు మొగ్గుచూపుతున్నారు. ఒకప్పుడు ఇంటర్ తర్వాత ఇంజినీరింగ్, బీటెక్ కోర్సులకే ఎక్కువ ప్రాధాన్యం ఉండగా ప్రస్తుతం పరిస్థితి పూర్తిగా మారుతోంది. బీటెక్ పూర్తి చేసినా ఉద్యోగాల కోసం సంవత్సరాల తరబడి ఎదురుచూడాల్సి వస్తోందనే అభిప్రాయం తల్లిదండ్రులు, విద్యార్థుల్లో పెరుగుతోంది. దీంతో ఇంటర్ నుంచే డిఫెన్స్ శిక్షణ తీసుకుని త్వరగా ఉద్యోగావకాశాలు పొందాలనే ఆలోచన పెరుగుతోంది.ఇంటర్మీడియట్‌తో పాటు ప్రత్యేక డిఫెన్స్ కోచింగ్ తీసుకుంటే ఆర్మీ, ఎయిర్‌ఫోర్స్, నేవీ, పారా మిలిటరీ దళాలు, ఎన్‌డీఏ వంటి విభాగాల్లో అవకాశాలు పొందవచ్చని విద్యార్థులు భావిస్తున్నారు. అదే సమయంలో ఎంసెట్ రాసి బీటెక్ వైపు వెళ్లే అవకాశం కూడా ఉండటంతో డిఫెన్స్ కోర్సులను భవిష్యత్‌కు భరోసాగా చూస్తున్నారు.ఇటీవల వరంగల్‌లో నిర్వహించిన "వరంగల్ ఇంటర్మీడియట్ డిఫెన్స్ అకాడమీ" ప్రారంభోత్సవానికి ప్రముఖ విద్యాసంస్థల అధినేత వరదరెడ్డి హాజరుకాగా విద్యార్థులు, తల్లిదండ్రుల నుంచి విశేష స్పందన లభించింది. అకాడమీ విధానం, శిక్షణా విధానంపై పలువురు ప్రశంసలు కురిపించారు.డిఫెన్స్ కోర్సులపై ఆసక్తి పెరుగుతుండటంతో జిల్లాలోని అనేక ప్రైవేట్ ఇంటర్మీడియట్ కళాశాలలు కూడా "ఇంటర్‌తో పాటు డిఫెన్స్ అకాడమీ సౌకర్యం" అంటూ ప్రత్యేక ప్రచారం నిర్వహిస్తున్నాయి. విద్యార్థులను ఆకర్షించేందుకు ఫిజికల్ ట్రైనింగ్, ఎన్‌డీఏ కోచింగ్, హాస్టల్ సదుపాయాలు, ప్రత్యేక గ్రౌండ్ ప్రాక్టీస్ వంటి సౌకర్యాలు కల్పిస్తున్నట్లు వెల్లడిస్తున్నాయి.ప్రస్తుతం ఉమ్మడి వరంగల్ జిల్లాలో డిఫెన్స్ విద్య ఒక ట్రెండ్‌గా మారింది. ఉద్యోగ భద్రతతో పాటు దేశసేవ చేసే అవకాశం ఉండటంతో గ్రామీణ ప్రాంతాల విద్యార్థులతో పాటు పట్టణ యువత కూడా ఈ దిశగా అడుగులు వేస్తున్నారని విద్యావేత్తలు పేర్కొంటున్నారు.







# కేసులు లేకున్నా ఉద్యమము లో పాల్గొన్న వారందరూ ఉద్యమకారులే-విశ్వ భారత్ పార్టీ

**మన దునియా,హైదరాబాద్ జిల్లా:మే 29**



ఎం.ఎల్.సి. కోదం దరాం ను కలిసి వినతిపత్రం ఇచ్చి విశ్వభారత్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు వూళ్కుంధ కార్ శివకుమార్. ఉద్యమము లో పాల్గొన్నందుకు ఉపాది ./ఉద్యోగం కోల్పోయిన తెలంగాణ పేరుమీద ఏర్పాటు చేసిన వివిధ అసోసియేషన్ వ్యవస్థాపకులకు ఎలాంటి కేసులు లేని వారిని తెలంగాణ సాధన ఉద్యమకారులుగా గుర్తింపు కార్డు ఇప్పించాలని విశ్వభారత్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు వూళ్కుంధ కార్ శివ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఉద్యమం వివిధ రంగాల సంఘాల తో ఏర్పాటు అయినందున సమైక్యాంధ్ర ప్రదేశ్ లో తెలంగాణ పేరుతో వివిధ అసోసియేషన్లు రిజిస్టర్డ్ అయి ఉద్యమం లో పాల్గొన్న ఎలాంటి కేసులు లేని వివిధ సంఘాల వ్యవస్థాపక కార్యవర్గ సభ్యులను ఉద్యమకారులుగా గుర్తింపు ఇచ్చి ప్రత్యేక కేటగిరి వర్తింప చేయుట 5వ కేటగిరి లో (రిజిస్ట్రేషన్ పత్రాల ఆధారం గుర్తింపు),తెలంగాణ సాధన ఉద్యమ కార్యక్రమంలో పాల్గొన్నందుకు ఉన్న ఉపాధి/ ఉద్యోగం కోల్పోయి ఎలాంటి కేసులు లేని వారిని కూడా ఉద్యమకారులు గా ప్రత్యేక కేటగిరి వర్తింపచేయుట.(అధికారుల లేఖలు ఆధారముగా),తెలంగాణ సాధన ఉద్యమం లో పాల్గొన్నందుకు ఎలాంటి లేదా ఏ విధముగా నైనా నష్టపోయిన (ఎలాంటి కేసులు లేని వారిని) కూడా వారిని ఉద్యమ కారులుగా గుర్తింపు ఇచ్చుట , ఫోటో ల ద్వారా గుర్తింపు,వీడియో ల ద్వారా గుర్తింపు,లేఖలు ద్వారా గుర్తింపు, (వ్రాతపూర్వకం ధృవీకరణ) ఉద్యమ కారుల గుర్తింపు విధానం లో నియమ నిబంధనలను చేర్చాలని ఉద్యమకారుల గుర్తింపు కమిటీ సభ్యులు . ఎం ఎల్. సి కోదండరాం స్వగృహం లో కలిసి వినతిపత్రం ఇచ్చి కోరినట్లు విశ్వభారత్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు వూళ్కుంధ కార్ శివకుమార్ తెలిపారు.ఈ కార్యక్రమంలో శివ నర్సింగరావు,సాగర్, శ్రీధర్,దుర్గేశ్ తదితరులు పాల్గొన్నారు...

# పోలీసుల నిఘా

**అర్ధరాత్రి వేళ సీఐ వినయ్ కుమార్ తనిఖీలు**

**మన దునియా,మహబూబాబాద్,గూడూరు:మే 29**



మహబూబాబాద్:: గూడూరు మండల కేంద్రంలో శాంతి భద్రతలను పటిష్టం చేసేందుకు మరియు నేరాల నియంత్రణకు గూడూరు సీఐ వినయ్ కుమార్ అత్యంత చురుగ్గా వ్యవహరిస్తున్నారు. స్థానిక ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని, అసాంఘిక శక్తులపై ఉక్కుపాదం మోపే క్రమంలో ఆయన ప్రత్యేక కార్యాచరణను అమలు చేస్తున్నారు.అర్ధరాత్రి వేళ సీఐ వినయ్ కుమార్, ఎస్సై గిరిధర్ రెడ్డి మరియు బ్లూ కోల్ట్ పోలీసు బృందాలతో కలిసి గూడూరు మండలంలోని వివిధ ప్రాంతాల్లో విస్తృత తనిఖీలు నిర్వహించారు.చీకటి పడిన తర్వాత అసాంఘిక కార్యకలాపాలకు వేదికగా మారే అవకాశం ఉన్న నిర్మానుష్య ప్రాంతాలు, శివారు ప్రాంతాలు మరియు అనుమానాస్పద స్థావరాలపై నిరంతరం నిఘా ఉంచడం.

బహిరంగ మద్యం సేవించడం

రోడ్ల పక్కన, పార్కులు మరియు ఇతర బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తూ ఇతరులకు అసౌకర్యం కలిగిస్తున్న వ్యక్తులను గుర్తించడం.రాత్రిపూట చోరీలు, గొడవలు మరియు ఇతర శాంతి భద్రతల సమస్యలను అరికట్టడం.

తనిఖీల్లో చోటుచేసుకున్న పరిణామాలు

ఈ తనిఖీల సందర్భంగా బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తున్న పలువురు వ్యక్తులను పోలీసులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. నిబంధనలను ఉల్లంఘించి ప్రజలకు ఇబ్బంది కలిగిస్తున్న వారిపై చట్టప్రకారం కఠినమైన కేసులు నమోదు చేశారు. సీఐ వినయ్ కుమార్ మాట్లాడుతూ, పట్టుబడిన వారిపై ఎటువంటి రాజీ లేకుండా చర్యలు ఉంటాయని, చట్టాన్ని ఎవరూ చేతుల్లోకి తీసుకోకూడదని స్పష్టం చేశారు.

ప్రజలకు విజ్ఞప్తి

శాంతి భద్రతల పరిరక్షణ అనేది కేవలం పోలీసుల బాధ్యత మాత్రమే కాదని, ఇందులో ప్రజల భాగస్వామ్యం కూడా ఎంతో అవసరమని సీఐ పేర్కొన్నారు. రాత్రివేళ అనుమానాస్పదంగా ఎవరైనా సంచరిస్తుంటే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు. యువత అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండి, తమ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకోవాలని సూచించారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం, గొడవలు పడటం వంటి పనులకు పాల్పడితే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు.?రాబోయే రోజుల్లో కూడా ఇలాంటి ఆకస్మిక తనిఖీలు, పహారాను మరింత ముమ్మరం చేస్తామని, గూడూరు సర్కిల్ పరిధిలో నేర రహిత సమాజ స్థాపనకు కృషి చేస్తామని స్థానిక పోలీసులు స్పష్టం చేశారు.

మన దునియా

మన అక్షరం - మన ప్రపంచం

# షుగర్ ఫ్రీ స్నాక్స్ ఆరోగ్యానికి మంచిదా?

కాలం మారుతున్న కొద్దీ మనం తినే ఆహారంలో కూడా విషపూరిత అంశాలు చేరిపోతున్నాయి. మనం రోజూ తినే ఆహారమే నేడు మనిషి ఎదుర్కొంటున్న అనేక వ్యాధులకు కారణం. మొదట్లో, చెడుకు బానిసలుగా ఉన్నవారు మాత్రమే అనారోగ్యానికి గురవుతారు. అయితే ఇప్పుడు మనం తినే ఆహారంలో కాస్త మార్పు వచ్చినా గుండె జబ్బులు, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు వచ్చే అవకాశాలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. ఈ మధ్య కాలంలో షుగర్, స్థూలకాయం, క్యాన్సర్ వంటి సమస్యలు పంచదారతో కూడిన ఆహారం తీసుకోవడం వల్ల వస్తాయని చెప్పారు. అందువల్ల, చాలా మంది ప్రజలు చక్కెర ఆహారాలకు దూరంగా ఉండటం , చక్కెర లేని ఉత్పత్తులను తీసుకోవడం ద్వారా ఆరోగ్యకరమైన జీవనశైలిని గడుపుతున్నారని అనుకుంటారు. అయితే మనం అనుకున్నట్లుగా చక్కెర రహిత ఉత్పత్తులు నిజంగా ఆరోగ్యానికి మంచివేనా? దీని గురించి నిపుణులు ఏమంటారు? పేరు సూచించినట్లుగా, చక్కెరను ఉపయోగించకుండా చక్కెర రహిత ఉత్పత్తులు తయారు చేయబడతాయి . కానీ తీపి రుచిని అందించడానికి తక్కువ కేలరీలతో ప్రత్యామ్నాయ స్వీటెనర్లను ఉపయోగిస్తారు. అస్పర్టమే సాధారణంగా అటువంటి చక్కెర రహిత ఉత్పత్తులలో ఉపయోగిస్తారు. వీటిని సాధారణంగా చూయింగ్ గమ్ , బేకింగ్ సోడాలో ఉపయోగిస్తారు. అస్పర్టమే కాకుండా, సాచరిన్ , సుక్రలోజ్ కూడా సాధారణంగా చక్కెర రహిత ఉత్పత్తులలో కనిపిస్తాయి. ఇప్పుడు మన ముందున్న ప్రశ్న ఏమిటంటే, చక్కెరను ఉపయోగించకుండా తయారు చేసే ఈ షుగర్ ఫ్రీ ఉత్పత్తుల వినియోగం నిజంగా ఆరోగ్యానికి మంచిదేనా, పోషకాహార నిపుణుడు అమిత గాద్రే ప్రకారం, చక్కెర కంటెంట్ వినియోగంతో పోలిస్తే చక్కెర లేని స్వీట్లు తీసుకోవడం ఆరోగ్యానికి మంచిదే. ఉత్పత్తులు. కానీ షుగర్ లేదనే కారణంతో ఎక్కువగా తినడం ప్రారంభిస్తే సమస్యలు వస్తాయి. పండుగల సమయంలో తరచుగా భోజనం చేయడంలో తప్పులేదు. ప్రతిరోజూ షుగర్ ఫ్రీ ఉత్పత్తులను తీసుకోవడం ఖచ్చితంగా మంచిది కాదు. షుగర్ ఫ్రీ క్యాండీలలో కూడా మీరు జాగ్రత్తగా ఉండాలి, ఎందుకంటే వాటిలో మీ క్యాలరీలను పెంచే ఇతర పదార్థాలు ఉంటాయి. అమిత ప్రకారం, మీరు వారానికి ఒకసారి చక్కెర లేని ఉత్పత్తిని తీసుకోవచ్చు. మిఠాయిల కోసం మార్కెట్లకు వెళ్లినప్పుడు రెండు రకాల స్వీట్లు దొరుకుతాయి. ఒకదానిలో షుగర్ వాడలేదని రాసి ఉండగా, మరో దానిలో షుగర్ ఫ్రీ అని రాసి ఉంది. మంచి ఆరోగ్యం విషయంలో దేన్ని ఎంచుకోవాలి అనే విషయంలో వినియోగదారులుగా మనం అయోమయం చెందడం సర్వసాధారణం. అయితే రెంటికి ఏమైనా తేడా ఉందా? లేక వీరిద్దరూ మిఠాయిల కోవకు చెందినవారే అనే సందేహం రావడం సహజం. వారు చక్కెరను ఉపయోగించరు లేదా చక్కెర రహితంగా లేబుల్ చేయబడిన ఉత్పత్తులలో చక్కెరకు ప్రత్యామ్నాయంగా ఏ ఇతర ఉత్పత్తిని ఉపయోగించరు. కానీ ఆ మిఠాయిని తయారు చేయడానికి ఉపయోగించే ఇతర పదార్థాలు తీపి భాగం కలిగి ఉండవచ్చు. కానీ షుగర్ ఫ్రీ ఉత్పత్తులలో చక్కెర ఉండదు. బదులుగా, అస్పర్టమే, సాచరిన్ , సుక్రలోజ్ వంటి పైన పేర్కొన్న పదార్థాలు ఉపయోగించబడతాయి. వీటిలో ఏది తినాలనేది మన ఇష్టం.





## ఈ టీలు తాగితే చాలు.. బెల్లీ ఫ్యాట్ కరిగిపోవడం ఖాయం!



ప్రస్తుత రోజుల్లో స్త్రీ పురుషులు చాలామంది అధిక బరువు బెల్లీ ఫ్యాట్ సమస్యతో ఇబ్బంది పడుతున్న విషయం తెలిసిందే. వీటి కారణంగా చాలామంది వారి సొంత పనులు చేసుకోవడానికి కూడా ఇబ్బంది పడుతూ ఉంటారు.కొన్ని కొన్ని సార్లు ఈ బెల్లీ ఫ్యాట్ కారణంగా బాడీ షేమింగ్ కామెంట్స్ ని కూడా ఎదుర్కోవాల్సి వస్తూ ఉంటుంది. అయితే ఈ బెల్లీ ఫ్యాట్ ని కరిగించుకోవడం కోసం కొన్ని రకాల టీలు బాగా ఉపయోగపడతాయి అని చెబుతున్నారు. ఇంతకీ ఆ టీ లు ఏవి అన్న విషయానికి వస్తే.. బరువు తగ్గడానికి ఉపయోగించే తీలను స్లిమ్మింగ్ టీలు అని పిలుస్తారు. ఈ స్లిమ్మింగ్ టీకి దాని ప్రభావాన్ని అందించే రెండు ప్రాథమిక పదార్థాలు కెఫిన్ , పాలీఫెనాల్స్. అదనపు ట్రైగ్లిజరైడ్‌లను కరిగించే నిర్దిష్ట ఎంజైమ్‌ను ప్రేరేపించడం ద్వారా, పాలీఫెనాల్స్ భాగం శరీరంలో అధిక ట్రైగ్లిజరైడ్ ఏర్పడే ప్రమాదాన్ని తొలగిస్తుందట. అలాగే శరీరంలో కొవ్వును సైతం కరిగిస్తుందని చెబుతున్నారు. కాగా స్లిమ్మింగ్ టీ తాగడం వల్ల జీవక్రియ రేటును పెంచడంలో సహాయపడుతుందట. ఇది శరీరంలో కొవ్వును చాలా తొందరగా కరిగిస్తుందని, ఇది వినియోగించే కేలరీల పరిమాణాన్ని కూడా తగ్గిస్తుందని చెబుతున్నారు. కార్బోహైడ్రేట్లు, చక్కెరలను కొవ్వుగా మార్చకుండా శరీరాన్ని నిరోధిస్తుందట. ఇది శరీరంలో ని కొవ్వు పరిమాణాన్ని తగ్గిస్తుందని, మీరు బరువు తగ్గడానికి కొన్ని సులభమైన కార్యకలాపాలతో స్లిమ్మింగ్ టీని కూడా తాగేస్తే, సులభంగా బరువు తగ్గవచ్చని చెబుతున్నారు వైద్యులు. బయట మార్కెట్లో మనకు అనేక రకాల స్లిమ్మింగ్ టీలు అందుబాటులో ఉన్నాయి. వాటిని తాగడం వల్ల ఈజీగా మీరు అధిక బరువుతో పాటు బెల్లీ ఫ్యాట్ ని కూడా కరిగించుకోవచ్చు.

## ఈ ఫేస్ ప్యాక్ ట్రై చేస్తే చాలు.. నిముషాల్లో స్కిన్ మెరిసిపోవాల్సిందే!

చాలామంది స్త్రీ పురుషులు అందంగా కనిపించడం కోసం వేలకు వేలు డబ్బులు ఖర్చు చేస్తూ ఉంటారు. బ్యూటీ పార్లర్ల చుట్టూ తిరుగుతూ, రకరకాల బ్యూటీ ప్రోడక్టులు ఉపయోగిస్తూ ఉంటారు. ఇంకొందరు సహజంగా కనిపించే అందం కోసం ప్రయత్నిస్తూ ఉంటారు. కొందరు ఫంక్షన్ల కోసం నిమిషాల్లోనే మెరిసిపోయే స్కిన్ కావాలని కోరుకుంటూ ఉంటారు. మరి అలాంటి వాళ్ళు ఎటువంటి ఫేస్ ప్యాక్ ట్రై చేయాలో ఇప్పుడు మనం తెలుసుకుందాం.. అందులో మొదటిది శనగపిండి, పసుపు ఫేస్ ప్యాక్ కూడా ఒకటి. ఈ ప్యాక్ చేయడానికి మీరు రెండు టేబుల్ స్పూన్ల శెనగపిండి, ఒక టీస్పూన్ పసుపు పొడిని కలపాలి. పేస్ట్ చేయడానికి పాలు లేదా రోజ్ వాటర్ ఉపయోగించవచ్చు. దీన్ని మీ ముఖానికి అప్లై చేసి 20 నిమిషాల పాటు అలాగే ఉంచాలి. తర్వాత శుభ్రం చేస్తే సరిపోతుందట. మరొక రెమిడీ విషయానికి వస్తే.. బంగాళదుంప అలోవెరా, శెనగపిండి ఫేస్ ప్యాక్.. అయితే ఈ ప్యాక్ చేయడానికి బంగాళదుంప గుజ్జు, అలోవెరా జెల్ , రెండు టేబుల్ స్పూన్ల శెనగపిండిని కలపాలి. మీరు పేస్ట్ చేయడానికి నీటిని ఉపయోగించవచ్చు. ఈ ఇన్ ఫేస్ ప్యాక్‌ని అప్లై చేసి, మీ చర్మంపై 10 నిమిషాల పాటు ఉంచి, తర్వాత శుభ్రం చేయవచ్చని చెబుతున్నారు. మరో ఫేస్ ప్యాక్ విషయానికి వస్తే.. నిమ్మకాయ టమాటో ఫేస్ ప్యాక్ తో ఇన్స్టాంట్ అందాన్ని పొందవచ్చు అని చెబుతున్నారు. మరి ఈ మిశ్రమాన్ని ఎలా తయారు చేసుకోవాలి అన్న విషయానికి వస్తే.. ఈ ప్యాక్ కోసం, టొమాటో గుజ్జును తీసుకొని, ఒక టీస్పూన్ నిమ్మరసం జోడించాలి. అలా అప్లై చేసి 15 నిమిషాల పాటు అలాగే ఉంచి ఆ తర్వాత ముఖం శుభ్రం చేసుకోవాలి. మెరిసే చర్మం సొంతం కావాలి అనుకున్న వారు కాఫీ పాలు ప్యాక్ ట్రై చేస్తే చాలు. అందుకోసం ఈ రెండు పదార్థాలను 2:1 నిష్పత్తిలో కలిపి, మీ ముఖం మీద అప్లై చేయాలి. పాలలోని లక్షణాలు మీ చర్మానికి స్థితిస్థాపకతను నిర్ధారిస్తాయి. ఇది ముఖంపై ముడతలను తగ్గించడంతో పాటు, ముఖం మెరిసిపోయేలా చేయడంలో సహాయపడుతుందని చెబుతున్నారు.



## ఉద్యోగులు చేయి, మణికట్టు నొప్పితో ఎందుకు బాధపడుతున్నారు..?



నిరంతరం కంప్యూటర్ ముందు కూర్చునే వృత్తి నిపుణులు పని చేయడం సహజం. రోజులో ఎక్కువ భాగం పనికి కేటాయించడం అనేది కొంత మందిలో ఏదో ఒక అవసరం , ఆధునిక జీవనశైలి వలె దీనిని నివారించలేము అనేది కూడా వాస్తవం. చాలా మంది పని నిపుణులు పనిలో ఎక్కువ గంటలు గడపడం వంటి అనేక కారణాల వల్ల వేళ్లు, మణికట్టు, మోచేతులు , చేతుల్లో తీవ్రమైన నొప్పిని అనుభవిస్తారు. ఈ నొప్పిని తనిఖీ చేయకపోతే, ఇది దీర్ఘకాలిక చలనశీలత సమస్యలకు దారి తీస్తుంది. మీరు చేయగలిగే అనేక చేతి వ్యాయామాలు ఉన్నాయి, దీని కోసం డాక్టర్ లేదా ఫిజియోథెరపిస్ట్ మీకు మార్గనిర్దేశం చేయవచ్చు. ఆఫీసుకు వెళ్లేవారిలో చేయి నొప్పికి ఆరు సాధారణ కారణాల గురించి తెలుసుకుందాం. కంప్యూటర్‌ను ఉపయోగిస్తున్నప్పుడు టైపింగ్, మౌస్ ఉపయోగించడం, చేతిని నిరంతరం ఎత్తడం వంటి పునరావృత కదలికలు తరచుగా జరుగుతాయి, ఇది కండరాలు, స్నాయువులు , నరాలలో మంట , మైక్రోట్రామాకు దారితీస్తుంది. ఇది సాధారణంగా మణికట్టు, మోచేతులు , భుజాలను ప్రభావితం చేస్తుంది. కీబోర్డ్ , మౌస్ ఎక్కువసేపు ఉపయోగించడం వల్ల తరచుగా చేతులు , మణికట్టులో నొప్పి వస్తుంది. కొన్నిసార్లు తప్పు టైపింగ్ టెక్నిక్ లేదా గ్రిప్ ఉపయోగించే అవకాశాలు ఉన్నాయి. ఇందుకోసం మధ్యమధ్యలో చిన్నపాటి విరామాలు తీసుకోవడం, చేతులు, చేతులు, భుజాలను సాగదీయడం వంటి సాధారణ వ్యాయామాలు చేయవచ్చు. మీ కుర్చీ చాలా ఎత్తుగా లేదా చాలా తక్కువగా ఉంటే లేదా మీ డెస్క్ , మానిటర్ సరిగ్గా సర్దుబాటు చేయకపోతే, అది మీ మెడ, భుజాలు , చేతుల్లో ఒత్తిడిని కలిగిస్తుంది . ఈ నొప్పి మీ మణికట్టును ప్రభావితం చేసే కార్పల్ టన్నెల్ సిండ్రోమ్ , స్నాయువుల వాపు వంటి టెండినిటిస్ వంటి సమస్యలను కలిగిస్తుంది. మీకు సరిపోయేలా కార్యాలయాన్ని ఏర్పాటు చేసుకోవడం ఈ సమస్యలను నివారించడంలో సహాయపడుతుంది. మీరు విరామం లేకుండా చాలా గంటలు పని చేస్తున్నారని గమనించండి. వ్యాయామం లేకపోవడం లేదా శారీరక శ్రమ లేకపోవడంతో పాటు పెరిగిన పని , ఒత్తిడి తీవ్రమైన నొప్పికి దారి తీస్తుంది. టెన్నిస్ ఎల్బో లేదా గోల్ఫర్స్ ఎల్బో వంటి టెండినిటిస్ (కండరాల వాపు) వంటి పరిస్థితులను నిర్ధారించడానికి మీ వైద్యుడికి వైద్య పరీక్ష సహాయపడుతుంది , ఇవి మోచేయిని ప్రభావితం చేసే సాధారణ సమస్యలు. ముఖ్యంగా పునరావృత కార్యకలాపాలు చేసే వ్యక్తులలో ఈ నొప్పులు సర్వసాధారణం. అలాంటి నొప్పి లేదా అసౌకర్యం ఉంటే, వైద్యుడిని చూడటం మంచిది. ఒక వ్యక్తి పేలవమైన , నిష్క్రియాత్మక జీవనశైలిని నడిపించినప్పుడు , శారీరక శ్రమలకు తక్కువ సమయం ఇచ్చినప్పుడు, వారు కండరాల నొప్పి సమస్యను అభివృద్ధి చేయవచ్చు. అదనంగా, ధూమపానం లేదా ఊబకాయం , మునుపటి గాయాలు లేదా మధుమేహం , ఆర్థరైటిస్ వంటి సమస్యలను కలిగి ఉన్న వ్యక్తులు చేతులు , చేతుల్లో నొప్పిని కలిగి ఉంటారు. దీని కోసం, క్రమం తప్పకుండా స్ట్రెచింగ్ వ్యాయామాలు చేయండి , మీ పని స్థలాన్ని మీకు సౌకర్యవంతంగా ఉంచండి. క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు కూడా చేయించుకోండి.

## తిప్పతీగ ఆకు తింటే తిప్పలన్నీ మాయం..



తిప్పతీగ ఆయుర్వేదంలో చాలా పురాతనమైన ఔషధ మొక్క. దీని ఆకులు, కాండం రెండూ అనేక ఆరోగ్య సమస్యలకు మంచి ఔషధంగా పనిచేస్తాయి. ఈ మొక్కలో పోషకాలు, యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలు పుష్కలంగా ఉన్నాయి.ఇది రోగనిరోధక శక్తిని పెంచుతుంది. అనేక వ్యాధులను తగ్గించడంలో సహాయపడుతుంది. 1. ఎముకలు: తిప్ప తీగను ప్రధానంగా ఎముకల బలహీనత, విరుగుడు గాయాలు (ఫ్రాక్చర్) సందర్భాలలో ఉపయోగిస్తారు. ఇది ఎముక కణాలను పునరుత్పత్తి చేస్తుంది. విరిగిన ఎముకలు మళ్లీ త్వరగా కుదించడానికి సహాయపడుతుంది. ఇందులో కాల్షియం, ఫాస్పరస్ వంటి ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. ఇది ఎముకల కండరాలను బలపరుస్తుంది. 2. జీర్ణక్రియ: తిప్ప తీగ ఆకులను జీర్ణ సమస్యలకు ఆయుర్వేద వైద్యంలో విరివిగా ఉపయోగిస్తారు. ఇది అజీర్ణం, గ్యాస్, కడుపు ఉబ్బరం, మలబద్ధకం వంటి సమస్యలను తగ్గిస్తుంది. ఇందులోని యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు జీర్ణవ్యవస్థను మెరుగుపరుస్తాయి. తిప్ప తీగ ఆకుల ముద్దను తింటే జీర్ణక్రియ మెరుగు పడుతుంది. 3. బరువు తగ్గడం: బచ్చలి కూరను బరువు తగ్గించే ప్రక్రియలో కూడా ఉపయోగిస్తారు. ఈ మొక్కలో ఉండే కాంపౌండ్స్ కొవ్వును కరిగించి శరీరంలో కొవ్వు నిల్వలను తగ్గిస్తాయి. ఇది శరీరంలో జీవక్రియను పెంచుతుంది. తద్వారా క్యాలరీలు తక్కువగా ఉండటం వల్ల బరువు తగ్గాలనుకునే వారికి ఇది సహాయపడుతుంది. 4. చక్కెర నియంత్రణ: తిప్పతీగ ఆకులు రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడతాయి. మధుమేహం ఉన్నవారికి ఇది ప్రధానంగా ఉపయోగపడుతుంది. ఈ మొక్కలోని రసాయనాలు ఇన్సులిన్ ఉత్పత్తిని ప్రోత్సహిస్తాయి. రక్తంలో గ్లూకోజ్ స్థాయిలను స్థిరంగా ఉంచుతాయి. అందువలన, ఇది మధుమేహం ప్రభావాన్ని తగ్గిస్తుంది. 5. కీళ్లనొప్పులు: తిప్ప తీగలోని యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు కీళ్ల నొప్పులను తగ్గిస్తాయి. కీళ్లనొప్పులు వంటి వ్యాధుల నివారణలో ఈ మొక్కను ఉపయోగించడం వల్ల శరీరంలోని కీళ్లలో మంట మరియు నొప్పులు తగ్గుతాయి. జాయింట్ సెన్సిటివిటీని తగ్గించడం ద్వారా జాయింట్ ఫ్లెక్సిబిలిటీని మెరుగుపరుస్తుంది. 6. చర్మ సమస్యలు: తిప్ప తీగ ఆకులు చర్మ సమస్యలకు ఉపయోగపడతాయి. ఇందులోని క్రిమినా శక లక్షణాలు కోతలు, కాలిన గాయాలు, చర్మ ఇన్ఫెక్షన్ల వంటి చర్మ సమస్యలను నివారిస్తాయి. ఆకును రసాన్ని తీసుకుని చర్మానికి రాసుకుంటే చర్మంపై జిడ్డు, మొటిమలు తగ్గుతాయి.

## అందం కోసం విలువైన రహస్యం పటిక

పటిక అనేది బహుముఖ సహజ నివారణ. పటికను మీరు సాధారణంగా కొన్ని షాపుల్లో చూసే ఉంటారు. ఈ పటికలో క్రిమి సంహారక గుణాలు కలిగి ఉండడంతో, గాయాలైనప్పుడు రక్తం కారిపోకుండా పటిక కాపాడగలదు. ఇందులోని పొటాషియం, అల్యూమినియం, సల్ఫేట్ అనే రసాయన పదార్థాలు మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేకూరిస్తాయి. ఇది జుట్టును శుభ్రపరచడంలో, శరీరంపై ముడుతలకు చికిత్స చేయడంలో, చెమటను నియంత్రించడంలో, చిగుళ్ల రక్తస్రావం నుండి ఉపశమనం పొందడంలో ఇంకా మూత్ర ఇన్ఫెక్షన్ల నుండి రక్షించడంలో సహాయపడుతుంది. పటికను దంతాలను శుభ్రపరచడానికి మరియు చిగుళ్ళను బలోపేతం చేయడానికి ఉపయోగిస్తారు. ఇది పంటి నొప్పిని కూడా తగ్గిస్తుంది. పటికను దంతాలను శుభ్రపరచడానికి, చిగుళ్ళను బలోపేతం చేయడానికి ఉపయోగిస్తారు. ఇది పంటి నొప్పిని కూడా తగ్గిస్తుంది. పటికలో యాంటీ బాక్టీరియల్ లక్షణాలు ఉంటాయి. ఇది చర్మంపై ఇన్ఫెక్షన్లను నివారిస్తుంది. పటిక నీటితో జుట్టు కడగడం వల్ల తలపై ఉన్న జుట్టులో ఉండే మురికి, పేలు వంటి తొలిగిపోతాయి. పటికను రాత్రంతా నీటిలో నానబెట్టి, ఉదయం మీ జుట్టును కడగాలి. యూరిన్ ఇన్ఫెక్షన్ నుండి ఉపశమనం కలిగించేందుకు ప్రైవేట్ పార్ట్ లను శుభ్రం చేయడానికి పటిక నీరు ఉపయోగపడుతుంది.



పటిక నీటితో పుక్కిలించడం చిగుళ్ల నుండి రక్తస్రావం నుండి ఉపశమనం కలిగిస్తుంది. నోటి దుర్వాసనను కూడా తగ్గిస్తుంది. పటిక పొడి శరీరంలో వాపు, నొప్పిని తగ్గించడంలో ఉపయోగపడుతుంది. ప్రభావిత ప్రాంతంపై దీన్ని పూయడం మంచిది. పటిక నీటిని ముఖానికి పట్టించడం వల్ల ముడతలు తగ్గుతాయి. రెగ్యులర్ గా ఉపయోగించడం వల్ల చర్మం బిగుతుగా, కాంతివంతంగా మారుతుంది. పటిక చెమట వాసనను తగ్గించడంలో సహాయపడుతుంది. పటిక నీటితో స్నానం చేయడం వల్ల చెమట సమస్య తగ్గుతుంది.

# "ఇక నా వల్ల కాదు.." ఐపీఎల్ మధ్యలోనే చెప్పేసిన హార్దిక్ పాండ్యా..?

**తీవ్ర మానసిక ఒత్తిడి, అలసటలో ఆల్‌రౌండర్**

**సీజన్ మధ్యలోనే మేనేజ్‌మెంట్‌కు సమాచారం**

**రెండేళ్లుగా అభిమానుల హేళనలతో విసుగు**

**వేలంలోకి లేదా ట్రేడింగ్ ద్వారా మరో జట్టులోకి**



ముంబై ఇండియన్స్ జట్టులో కొంతకాలంగా సాగుతున్న అంతర్గత విభేదాలు, కెప్టెన్సీ వివాదం ఎట్టకేలకు ముగింపునకు వచ్చినట్లు కనిపిస్తోంది. తీవ్రమైన మానసిక ఒత్తిడి, శారీరక అలసటతో సతమతమవుతున్న ఆ జట్టు కెప్టెన్ హార్దిక్ పాండ్యా.. ముంబై ఫ్రాంచైజీని వీడాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. ఈ ఐపీఎల్ సీజన్ మధ్యలోనే జట్టు ప్లేఆఫ్స్ రేసు నుంచి తప్పుకొన్న వెంటనే హార్దిక్ తన నిర్ణయాన్ని యాజమాన్యానికి స్పష్టం చేశారని ఐపీఎల్ కు చెందిన ఓ అధికారి వెల్లడించారు. ఇరు వర్గాల అంగీకారంతోనే ఈ విడిపోయే ప్రక్రియ జరగనున్నట్లు సమాచారం.

రోహిత్ శర్మ స్థానంలో వచ్చి

2024 సీజన్‌లో ముంబై ఇండియన్స్ అభిమానుల గుండెల్లో కొలువైన రోహిత్ శర్మను తప్పించి, హార్దిక్ పాండ్యాకు కెప్టెన్సీ పగ్గాలు అప్పగించడం పెద్ద వివాదానికి దారితీసింది. అప్పటి నుంచి మైదానంలోకి హార్దిక్ ఎప్పుడు వచ్చినా సొంత అభిమానులే అతనిపై పెద్ద ఎత్తున హేళనలు చేస్తూ వచ్చారు. ఈ పరిణామాలు హార్దిక్‌ను తీవ్రంగా కలచివేసినట్లు తెలుస్తోంది. "గత మూడేళ్లుగా హార్దిక్ ఎంతో ఒత్తిడిని భరిస్తున్నాడు. పైకి అంతా బాగానే ఉందని నవ్వినా.. లోపల మాత్రం తీవ్రంగా నలిగిపోయాడు. దీనికి తోడు వెన్నునొప్పి గాయం కూడా వేధించింది" అని సదరు అధికారి తెలిపారు.

సీనియర్ల సహకారం కరవు?

2021లో హార్దిక్ వదిలి వెళ్లిన ముంబై డ్రెస్సింగ్ రూమ్ వాతావరణం, 2024లో అతను తిరిగి వచ్చేసరికి పూర్తిగా మారిపోయిందని విశ్లేషకులు చెబుతున్నారు. జట్టులోని సీనియర్ ఆటగాళ్లు హార్దిక్ కెప్టెన్సీతో ఏకీభవించలేకపోయారు. భారత టీ20 జట్టుకు ఆడేటప్పుడు వంద శాతం నిబద్ధతను కోరుకునే కొందరు సీనియర్లు.. ఐపీఎల్‌లో హార్దిక్ నాయకత్వంలో ఆడేటప్పుడు మాత్రం అతనికి ఆ స్థాయిలో సహకరించలేదనే భావన బాగా గాయపరిచినట్లు తెలుస్తోంది. అందరూ వేర్వేరు దిశల్లో లాగుతున్నప్పుడు ఎంతటి ఆటగాడైనా మానసికంగా అలసిపోవడం సహజం.

తదుపరి అడుగు ఎటువైపు?

ముంబై ఇండియన్స్‌తో హార్దిక్ ప్రయాణం ముగిసిందనేది స్పష్టమౌతున్నా అతను నేరుగా మెగా వేలంలోకి వస్తాడా లేక ట్రేడింగ్ పద్ధతి ద్వారా మరేదైనా జట్టుతో ఒప్పందం కుదుర్చుకుంటాడా అనేది ఇంకా తేలలేదు. మానసిక ప్రశాంతత కోసం చూస్తున్న హార్దిక్ పట్ల చెన్నై సూపర్ కింగ్స్ ఆసక్తి చూపే అవకాశం ఉందని ఊహాగానాలు వినిపిస్తున్నాయి. దీనిపై ఈ ఏడాది ఆగస్టు నాటికి పూర్తి స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

# సూర్యవంశీ మళ్లీ సెంచరీ మిస్.. ఫెరీరా సిక్సర్ల వర్షం.. రాజస్థాన్ భారీ స్కోరు

**ఐపీఎల్ క్వాలిఫైయర్ 2**

**20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 214 పరుగులు చేసిన రాజస్థాన్**

**గుజరాత్‌కు 215 పరుగుల భారీ లక్ష్యం**

**96 పరుగులతో విధ్వంసం సృష్టించిన వైభవ్ సూర్యవంశీ**

**రవీంద్ర జడేజా బాధ్యతాయుత ఇన్నింగ్స్.. చివర్లో ఫెరీరా మెరుపులు**

**నిరాశపరిచిన గుజరాత్ బౌలర్లు.. రషీద్ ఖాన్ ఖరీదైన స్పెల్**

ఐపీఎల్ 2026 సీజన్‌లో అత్యంత కీలకమైన క్వాలిఫైయర్ 2 మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్‌కు రాజస్థాన్ రాయల్స్ భారీ లక్ష్యాన్ని నిర్దేశించింది. చండీగఢ్‌లో జరుగుతున్న ఈ పోరులో తొలుత బ్యాటింగ్ చేసిన రాజస్థాన్, నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 214 పరుగుల భారీ స్కోరు చేసింది. వైభవ్ సూర్యవంశీ (47 బంతుల్లో 96; 8 ఫోర్లు, 7 సిక్సర్లు) విధ్వంసకర ఇన్నింగ్స్‌కు తోడు రవీంద్ర జడేజా (35 బంతుల్లో 45 నాటౌట్), డొనోవన్ ఫెరీరా (11 బంతుల్లో 38 నాటౌట్; 2 ఫోర్లు, 4 సిక్సర్లు) మెరుపులు మెరిపించడంతో గుజరాత్ ముందు కొండంత లక్ష్యం నిలిచింది.యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ మరోసారి తృటిలో శతకం చేజార్చుకున్నాడు. అయితే, ఆఖర్లో డొనోవన్ ఫెరీరా సృష్టించిన విధ్వంసంతో రాజస్థాన్ రాయల్స్ భారీ స్కోరును నమోదు చేసింది. గుజరాత్ టైటాన్స్‌తో జరుగుతున్న కీలక మ్యాచ్‌లో రాజస్థాన్ బ్యాటర్లు అద్భుత ప్రదర్శన కనబరిచారు. ముఖ్యంగా సూర్యవంశీ పరిణితి చెందిన ఆటతీరుతో ఆకట్టుకోగా, ఫెరీరా తన పవర్ హిట్టింగ్‌తో గుజరాత్ బౌలర్లకు చుక్కలు చూపించాడు.ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న రాజస్థాన్‌కు ఆరంభంలోనే గట్టి ఎదురుదెబ్బలు తగిలాయి. ఇన్నింగ్స్ మొదటి ఓవర్‌లోనే మహమ్మద్ సిరాజ్ బౌలింగ్‌లో యశస్వి జైస్వాల్ (1) ఔట్ కాగా, ఆ తర్వాత కగిసో రబాడా బౌలింగ్‌లో ధ్రువ్ జురెల్ (7) కూడా పెవిలియన్ చేరాడు. దీంతో రాజస్థాన్ 13 పరుగులకే 2 వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. ఈ దశలో వైభవ్ సూర్యవంశీ, ప్రమోషన్‌పై నాలుగో స్థానంలో వచ్చిన రవీంద్ర జడేజాతో కలిసి ఇన్నింగ్స్‌ను చక్కదిద్దాడు.సూర్యవంశీ ఒకవైపు ఆచితూచి ఆడుతూనే, చెత్త బంతులను బౌండరీలకు తరలించాడు. సిరాజ్, రబాడా వంటి ప్రమాదకర బౌలర్లను సైతం సమర్థవంతంగా ఎదుర్కొని పవర్‌ప్లేలో స్కోరు బోర్డును ముందుకు నడిపించాడు. ఈ క్రమంలో జడేజా కూడా దూకుడుగా ఆడటంతో రాజస్థాన్ తేరుకుంది. అద్భుతంగా ఆడుతూ శతకం దిశగా సాగిన సూర్యవంశీ దురదృష్టవశాత్తూ 96 పరుగుల వద్ద ఔటయ్యాడు. అతను సెంచరీ పూర్తి చేసుకోలేకపోయినా, జట్టుకు పటిష్టమైన పునాది వేశాడు. ఆ తర్వాత అసలు సిసలైన విధ్వంసం మొదలైంది. చివర్లో క్రీజులోకి వచ్చిన డొనోవన్ ఫెరీరా ఆకాశమే హద్దుగా చెలరేగాడు. ముఖ్యంగా ప్రపంచ స్థాయి స్పిన్నర్ రషీద్ ఖాన్ వేసిన 19వ ఓవర్‌లో ఫెరీరా విశ్వరూపం ప్రదర్శించాడు. ఆ ఓవర్లో మొత్తం నాలుగు భారీ సిక్సర్లు, ఒక డబుల్‌తో ఏకంగా 26 పరుగులు పిండుకున్నాడు. ఈ ఒక్క ఓవరే మ్యాచ్ స్వరూపాన్ని మార్చేసింది. ఫెరీరా మెరుపులతో రాజస్థాన్ రాయల్స్ నిర్ణీత ఓవర్లలో భారీ స్కోరు సాధించింది. గుజరాత్ బౌలర్లలో జాసన్ హోల్డర్ 4 ఓవర్లలో 27 పరుగులిచ్చి 2 వికెట్లు, కగిసో రబడ 35 పరుగులిచ్చి 2 వికెట్లు తీసి కాస్త ఫరవాలేదనిపించారు. అయితే, కీలక బౌలర్ రషీద్ ఖాన్ 2 ఓవర్లలోనే 45 పరుగులు సమర్పించి తీవ్రంగా నిరాశపరిచాడు. ఈ మ్యాచ్‌లో గెలిచి ఫైనల్ బెర్త్ ఖరారు చేసుకోవాలంటే గుజరాత్ టైటాన్స్ ఈ భారీ లక్ష్యాన్ని ఛేదించాల్సి ఉంటుంది.



## గిల్ సూపర్ సెంచరీ... ఐపీఎల్ ఫైనల్లోకి దూసుకెళ్లిన గుజరాత్... రాజస్థాన్ కల చెదిరింది!



**ఐపీఎల్ 2026 ఫైనల్ చేరిన గుజరాత్ టైటాన్స్**

**క్వాలిఫయర్ 2లో రాజస్థాన్ రాయల్స్‌పై 7 వికెట్ల తేడాతో గెలుపు**

**కెప్టెన్ శుభ్‌మన్ గిల్ అద్భుత సెంచరీ.. సాయి సుదర్శన్ హాఫ్ సెంచరీ**

**రాజస్థాన్ బ్యాటర్ సూర్యవంశీ 96 పరుగుల పోరాటం వృధా**

**మే 31న ఆర్సీబీతో గుజరాత్ టైటిల్ ఫైట్**

ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 2026 సీజన్‌లో గుజరాత్ టైటాన్స్ ఫైనల్స్‌కు దూసుకెళ్లింది. శుక్రవారం జరిగిన క్వాలిఫయర్-2 మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్‌పై 7 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. గుజరాత్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ (104) బాధ్యతాయుతంగా ఆడి అద్భుత సెంచరీతో ఆకట్టుకున్నాడు. సాయి సుదర్శన్ అర్ధసెంచరీతో రాణించాడు. రాజస్థాన్ నిర్దేశించిన 215 పరుగుల భారీ లక్ష్యాన్ని గుజరాత్ మరో 8 బంతులు మిగిలి ఉండగానే కేవలం 3 వికెట్లు కోల్పోయి ఛేదించింది.భారీ లక్ష్య ఛేదనలో గుజరాత్ ఏ దశలోనూ తడబడలేదు. ఓపెనర్లు శుభ్‌మన్ గిల్, సాయి సుదర్శన్ తొలి వికెట్‌కు 167 పరుగుల రికార్డు భాగస్వామ్యం నెలకొల్పి మ్యాచ్‌ను రాజస్థాన్ నుంచి లాగేసుకున్నారు. ముఖ్యంగా గిల్, రాజస్థాన్ బౌలర్లను ఊచకోత కోశాడు. కేవలం 53 బంతుల్లో 15 ఫోర్లు, 3 సిక్సర్లతో 104 పరుగులు చేసి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. మరోవైపు సాయి సుదర్శన్ 32 బంతుల్లో 58 పరుగులు చేశాడు. వీరిద్దరూ అవుటైన తర్వాత రాహుల్ తెవాటియా (17 నాటౌట్) తనదైన శైలిలో మ్యాచ్‌ను ముగించాడు.అంతకుముందు, టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న రాజస్థాన్ రాయల్స్‌కు ఆరంభంలోనే ఎదురుదెబ్బ తగిలింది. కేవలం 9 పరుగులకే 2 వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. అయితే, యువ బ్యాటర్ వైభవ్ సూర్యవంశీ వీరోచిత ఇన్నింగ్స్‌తో జట్టును ఆదుకున్నాడు. కేవలం 47 బంతుల్లో 8 ఫోర్లు, 7 సిక్సర్లతో 96 పరుగులు చేసి తృటిలో సెంచరీ చేజార్చుకున్నాడు. అతనికి రవీంద్ర జడేజా (45 నాటౌట్) చక్కటి సహకారం అందించాడు. చివర్లో డొనోవన్ ఫెరీరా (11 బంతుల్లో 38) విధ్వంసం సృష్టించడంతో రాజస్థాన్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 214 పరుగుల భారీ స్కోరు సాధించింది. గుజరాత్ బౌలర్లలో జాసన్ హోల్డర్, కగిసో రబాడ రెండేసి వికెట్లు పడగొట్టారు.ఈ విజయంతో గుజరాత్ టైటాన్స్ ఫైనల్‌కు అర్హత సాధించగా, రాజస్థాన్ రాయల్స్ ప్రస్థానం టోర్నీలో ముగిసింది. మే 31న (ఆదివారం) జరిగే టైటిల్ పోరులో గుజరాత్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ)తో తలపడనుంది.

## పాపం సాయి సుదర్శన్... వరుసగా రెండో మ్యాచ్ లోనూ చేజారిన బ్యాట్, వికెట్లపై పడింది!

**ఐపీఎల్ క్వాలిఫయర్ 2లో సాయి సుదర్శన్ వింత ఔట్**

**వరుసగా రెండో మ్యాచ్‌లోనూ హిట్ వికెట్‌గా వెనుదిరిగిన వైనం**

**రాజస్థాన్‌పై 32 బంతుల్లో 58 పరుగులు చేసిన సుదర్శన్**

**గిల్‌తో కలిసి తొలి వికెట్‌కు 167 పరుగుల భారీ భాగస్వామ్యం**


**215 పరుగుల లక్ష్య ఛేదనలో పటిష్ట స్థితిలో గుజరాత్**

ఐపీఎల్ 2026 సీజన్ క్వాలిఫయర్ 2 మ్యాచ్‌లో ఒక వింత, అనూహ్యమైన ఘటన చోటుచేసుకుంది. గుజరాత్ టైటాన్స్ యువ సంచలనం సాయి సుదర్శన్ వరుసగా రెండో మ్యాచ్‌లోనూ హిట్ వికెట్‌గా ఔటయ్యి అందరినీ ఆశ్చర్యపరిచాడు. రాజస్థాన్ రాయల్స్‌తో జరుగుతున్న ఈ కీలక పోరులో అద్భుతమైన ఫామ్‌తో అర్ధశతకం పూర్తి చేసుకున్న సుదర్శన్, దురదృష్టవశాత్తు తన వికెట్‌ను తానే పడగొట్టుకున్నాడు.రాజస్థాన్ బౌలర్ బ్రిజేష్ శర్మ వేసిన 13వ ఓవర్‌లో ఈ ఘటన జరిగింది. ఆఫ్ స్టంప్ అవతల వేసిన ఫుల్ టాస్ బంతిని ఆడే క్రమంలో సుదర్శన్ బ్యాట్‌పై నియంత్రణ కోల్పోయాడు. షాట్ ఆడిన తర్వాత అతని చేతి నుంచి జారిన బ్యాట్ నేరుగా వికెట్లను తాకింది. దీంతో ఫీల్డ్ అంపైర్ అతడిని హిట్ వికెట్‌గా ప్రకటించారు. అంతకుముందు మ్యాచ్‌లోనూ ఇదే తరహాలో ఔటైన సుదర్శన్, మళ్లీ అదే రీతిలో వెనుదిరగడంతో నాన్-స్ట్రైకర్ ఎండ్‌లో ఉన్న కెప్టెన్ శుభ్‌మన్ గిల్ తీవ్ర నిరాశతో మోకాళ్లపై కూలబడిపోయాడు.ఔటయ్యే సమయానికి సుదర్శన్ కేవలం 32 బంతుల్లో 8 ఫోర్లు, 1 సిక్సర్‌తో 58 పరుగులు చేసి పటిష్ఠ స్థితిలో ఉన్నాడు. కెప్టెన్ గిల్ (100లి)తో కలిసి తొలి వికెట్‌కు 167 పరుగుల భారీ భాగస్వామ్యం నెలకొల్పి జట్టు విజయానికి బలమైన పునాది వేశాడు. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన రాజస్థాన్ 20 ఓవర్లలో 6 వికెట్లకు 214 పరుగులు చేయగా, గుజరాత్ ఈ భాగస్వామ్యంతో బలమైన స్థితిలో నిలిచింది.అంతకుముందు, ఆర్సీబీతో జరిగిన క్వాలిఫయర్-1లోనూ ఇలాగే సాయిసుదర్శన్ తన బ్యాట్ ను వికెట్లపైకి జారవిడిచి హిట్ వికెట్ రూపంలో అవుటయ్యాడు. ఇవాళ కూడా అదే రీతిలో అవుట్ కావడంతో నిశ్చేష్టకు గురయ్యాడు. తీవ్ర నిరాశతో మైదానం వీడాడు.



మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం


## టాక్ తో సంబంధం లేని వసూళ్లతో 'దృశ్యం 3'




మోహన్ లాల్.. మీనా ప్రధానమైన పాత్రలను పోషించిన 'దృశ్యం 3', ఈ నెల 21వ తేదీన థియేటర్లకు వచ్చింది. జీతూ జోసెఫ్ దర్శకత్వం వహించిన సినిమా ఇది. ఎప్పుడూ మలయాళంలో మోహన్ లాల్ చేయడం .. తెలుగు రీమేక్ వెంకటేశ్ చేస్తూ రావడం జరిగింది. కానీ ఈ సారి ఏమైందో తెలియదు గానీ, మోహన్ లాల్ సినిమానే అనువాదంతో తెలుగులో వదిలారు. కంటెంట్ కి ఉన్న క్రేజ్ కారణంగా, థియేటర్ల దగ్గర సందడి గట్టిగానే కనిపించింది.'దృశ్యం 3' సినిమాకి మిక్స్ టాక్ వచ్చింది. దాంతో ఈ సినిమా వసూళ్ల పరంగా ఎంతవరకూ ముందుకు వెళుతుందనేది విషయంలో ఒక సందిగ్ధత నెలకొంది. ఈ నేపథ్యంలో ప్రపంచ వ్యాప్తంగా ఈ సినిమా తొలివారంలో 200 కోట్ల మార్క్ ను టచ్ చేసింది. అందుకు సంబంధించిన అధికారిక ప్రకటన కూడా చేస్తూ పోస్టర్ వదిలారు. ఈ సినిమా గురించి వ్యక్తమైన అభిప్రాయాలను చూస్తే, ఈ స్థాయి వసూళ్లు గొప్పగానే అనిపిస్తాయి. దృశ్యం .. దృశ్యం 2 సినిమాలలో స్క్రీన్ ప్లే పరంగా జీతూ జోసెఫ్ ఒక మేజిక్ చేశాడు. థియేటర్లో కూర్చున్న ప్రేక్షకులు ఆ ట్విస్టులను ఒక రేంజ్ లో ఎంజాయ్ చేశారు. కానీ అలాంటి ఒక మేజిక్ ఆయన ఈ సినిమాలో చేయలేకపోయారు. సెకండాఫ్ కోసం ఫస్టాఫ్ ను లాగుతూ వచ్చాడనే ఒక విమర్శ బలంగా వినిపిస్తూ వచ్చింది. అయినా గతంలోని రెండు సినిమాలకి గల క్రేజ్ కారణంగా, ఈ సినిమా పట్ల ఆడియన్స్ ఎక్కువ ఆసక్తిని కనబరుస్తూ వచ్చారు. అందుకే ఈ స్థాయి వసూళ్లు సాధ్యమయ్యాయని అంటున్నారు. జూన్ చివరి వారంలోగానీ .. జులై తొలివారంలోగాని ఈ సినిమా 'అమెజాన్ ప్రైమ్' కి రానుందనే టాక్ వినిపిస్తోంది.

## జూన్ 4న 'పెద్ది' రాక... రామ్ చరణ్ బాక్సాఫీస్ లెక్కలపై ఆసక్తికర చర్చ

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ కెరీర్‌లో ఎన్నో హిట్లు, కొన్ని ఫ్లాపులు ఉన్నాయి. 'ఆర్ఆర్ఆర్' వంటి ఇండస్ట్రీ హిట్ తర్వాత ప్రపంచవ్యాప్త గుర్తింపు సాధించినప్పటికీ, ఆ తర్వాత వచ్చిన సోలో చిత్రం 'గేమ్ ఛేంజర్' బాక్సాఫీస్ వద్ద ఆశించిన విజయాన్ని అందుకోలేకపోయింది. ఈ నేపథ్యంలో, ఇప్పుడు అందరి దృష్టి ఆయన తదుపరి చిత్రం 'పెద్ది'పైనే ఉంది. భారీ అంచనాల మధ్య రాబోతున్న ఈ సినిమా, చరణ్ గత చిత్రాల బాక్సాఫీస్ ఫలితాల నేపథ్యంలో ఆసక్తికరమైన చర్చకు దారితీస్తోంది.'ఆర్ఆర్ఆర్'తో సుమారు రూ.1350 కోట్ల గ్రాస్ వసూలు చేసి కెరీర్‌లోనే అతిపెద్ద విజయాన్ని అందుకున్న చరణ్, 'గేమ్ ఛేంజర్'తో మాత్రం నిరాశపరిచారు. దాదాపు రూ.350-500 కోట్ల బడ్జెట్‌తో తెరకెక్కిన ఆ చిత్రం ప్రపంచవ్యాప్తంగా కేవలం రూ.203 కోట్లు మాత్రమే రాబట్టింది. అంతకుముందు 'ఆచార్య' (రూ.78 కోట్లు), 'వినయ విధేయ రామ' (రూ.94 కోట్లు) వంటి చిత్రాలు కూడా వాణిజ్యపరంగా విఫలమయ్యాయి. అయితే 'రంగస్థలం' (రూ.216 కోట్లు), 'ధృవ' (రూ.95 కోట్లు) వంటి బ్లాక్‌బస్టర్లు ఆయన ఖాతాలో ఉన్నాయి. ఈ మిశ్రమ ఫలితాల మధ్య 'పెద్ది' రాక చరణ్ కెరీర్‌కు ఎంతో కీలకంగా మారింది.బుచ్చిబాబు సానా దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'పెద్ది' ఒక గ్రామీణ క్రీడా నేపథ్యం ఉన్న యాక్షన్ డ్రామా. ఈ చిత్రంలో జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తుండగా, శివ రాజ్‌కుమార్, జగపతిబాబు, దివ్యేందు శర్మ కీలక పాత్రలు పోషిస్తున్నారు. సుమారు రూ.350 కోట్ల భారీ బడ్జెట్‌తో నిర్మించిన ఈ సినిమా, జూన్ 4న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి రానుంది. ఇప్పటికే సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ముఖ్యంగా ఓవర్సీస్ మార్కెట్‌లో అడ్వాన్స్ బుకింగ్స్ జోరుగా సాగుతున్నాయి. ఉత్తర అమెరికాలో దాదాపు 19,000 టిక్కెట్లు అమ్ముడై, అడ్వాన్స్ సేల్స్ ద్వారా 533,000 డాలర్లకు పైగా వసూళ్లు సాధించింది. ఇది 'గేమ్ ఛేంజర్' ప్రీమియర్ల కోసం సాధించిన మొత్తం ప్రీ-సేల్స్‌లో 77 శాతం కావడం విశేషం.ఇటీవల తెలుగు చిత్ర పరిశ్రమలో నిర్మాతలు, ఎగ్జిబిటర్ల మధ్య తలెత్తిన రెవెన్యూ షేరింగ్ వివాదాలను పరిష్కరించడంలో మెగాస్టార్ చిరంజీవి కీలక పాత్ర పోషించారు. ఆయన చొరవతో కొత్త పర్సంటేజ్ ఆధారిత మోడల్‌కు అందరూ అంగీకరించడంతో 'పెద్ది'కి లైన్ క్లియర్ అయింది. ఈ చిత్రానికి ఏ.ఆర్. రెహమాన్ సంగీతం అందించడం, క్రీడాకారుడి పాత్ర కోసం రామ్ చరణ్ మేకోవర్ సినిమాపై ఆసక్తిని మరింత పెంచుతున్నాయి. 'గేమ్ ఛేంజర్' నిరాశ తర్వాత వస్తున్న ఈ చిత్రంతో రామ్ చరణ్ భారీ విజయాన్ని అందుకొని తన బాక్సాఫీస్ సత్తాను మరోసారి నిరూపించుకుంటారని అభిమానులు, ట్రేడ్ వర్గాలు ఆశిస్తున్నాయి.






# ఐవరీ చీరలో అప్సరసలా జాన్వీ.. 'పెద్ది' ప్రమోషన్లలో స్పెషల్ అట్రాక్షన్!

- 'పెద్ది' సినిమా ప్రమోషన్లలో జాన్వీ కపూర్ కొత్త లుక్
- డిజైనర్ అనామికా ఖన్నా రూపొందించిన ఐవరీ శారీలో మెరుపులు
- కేప్-స్టైల్ పల్లుతో సంప్రదాయానికి ఆధునికత జోడింపు
- సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న జాన్వీ లేటెస్ట్ ఫొటోలు
- జూన్ 4న రామ్ చరణ్ 'పెద్ది' చిత్రం విడుదల

యువ నటి జాన్వీ కపూర్ తన రాబోయే చిత్రం 'పెద్ది' ప్రమోషన్లలో భాగంగా తన స్టైలిష్ లుక్స్‌తో అందరి దృష్టిని ఆకర్షిస్తున్నారు. తాజాగా ప్రముఖ డిజైనర్ అనామికా ఖన్నా ప్రత్యేకంగా రూపొందించిన ఐవరీ రంగు చీరలో ఆమె అచ్చం దేవకన్యలా కనిపించి ఫ్యాషన్ ప్రియులను మంత్రముగ్ధులను చేశారు.తన ఇన్‌స్టాగ్రామ్‌లో ఈ ఫొటోలను పంచుకుంటూ, "హెలో ఫ్రమ్ యువర్ జాను పాపా" అంటూ సరదా క్యాప్షన్‌ను జోడించారు. సున్నితమైన ఎంబ్రాయిడరీతో, షీర్ ఫ్యాబ్రిక్‌పై డిజైన్ చేసిన ఈ చీరలో ఆమె అప్సరసను తలపించారు. ఈ చీరకట్టులో డ్రామాటిక్ కేప్-స్టైల్ పల్లు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. దీనికి జత చేసిన స్కాల్ప్డ్ లేస్ బోర్డర్లు సంప్రదాయానికి ఆధునికతను జోడించాయి. దీనికి మ్యాచింగ్‌గా హెవీ ఎంబ్రాయిడరీతో కూడిన స్వీట్‌హార్ట్ నెక్‌లైన్ బ్లౌజ్‌ను ధరించారు. రామ్ చరణ్ హీరోగా, బుచ్చిబాబు సానా దర్శకత్వంలో 'పెద్ది' చిత్రం తెరకెక్కుతోంది. ఈ యాక్షన్ డ్రామాకు ఏ.ఆర్. రెహమాన్ సంగీతం అందిస్తున్నారు. జూన్ 4న ఈ సినిమా విడుదల కానుంది. ప్రమోషన్లలో భాగంగా బెంగళూరు, ఢిల్లీ వంటి నగరాల్లో జాన్వీ తన ఎత్నిక్ లుక్స్‌తో ఆకట్టుకుంటున్నారు. స్టైలిస్ట్ మేగన్ కాన్సెసియో స్టైల్ చేసిన ఈ లేటెస్ట్ లుక్, ప్రస్తుతం సోషల్ మీడియాలో ట్రెండింగ్‌లో ఉంది.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY AAKULA SUDHAKAR, PUSHPALATHA PUBLICATIONS AND PRINTING, HNo: 1-83, B.C.Colony, BOLLONIPALLY ARSHANPALLY, NALLA-BELLY MANDALAM, WARANGAL DIST - 506349, TELANGANA STATE, PUBLISHED PUSHPALATHA PUBLICATIONS HNo. 1-83, B.C.Colony, BOLLONIPALLY ARSHANPALLY, NALLABELLY MANDALAM, WARANGAL DIST- 506349.TELANGANA STATE,TITEL-code : RNI NUMBER ; TELTEL-2023/85680, Cel1 No: 9603969335, MANADUNIA 2022 @ gmail.com